f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
25-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 205
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : నవమి తె.03.10 వరకు, నక్షత్రం: అనురాధ, ఉ:09.14 వరకు, వర్జ్యం: మ.02.41-04.15 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.24 వరకు, రాహుకాలం: ఉ.10.44-12.18 వరకు



చంద్రయాన్-3

## పని మొదలుపెట్టిన ల్యాండర్ పేలోడ్‌లు..

పరిశోధనలకు దక్షిణ ధృవం బెస్ట్ ప్లేస్

ప్రజ్ఞాన్ తన పనిని ప్రారంభించింది: ఇస్రో ఛైర్మన్

మిషన్ తదుపరి కార్యకలాపాలపై ఇస్రో దృష్టి

26న బెంగళూరుకు మోదీ!

**బెంగళూరు, ఆగస్టు 24 (మనం న్యూస్):** చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్ 'విక్రమ్'.. జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ల్యాండర్ నుంచి ప్రగ్యాన్ రోవర్ సైతం బయటకు వచ్చింది. ఈ క్రమంలోనే మిషన్ తదుపరి కార్యకలాపాలపై ఇస్రో దృష్టి సారించింది. అన్ని కార్యకలాపాలు షెడ్యూల్ ప్రకారం సాగుతున్నట్లు గురువారం వెల్లడించింది. అన్ని వ్యవస్థలు సవ్యంగా సాగుతున్నట్లు ట్వీట్ చేసింది. దీంతోపాటు చంద్రుడిపై అడుగుపెట్టే క్షణాల ముందు ల్యాండర్ ఇమేజర్ కెమెరా ఒడిసిపట్టిన దృశ్యాలకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. ల్యాండర్ మాడ్యుల్‌లోని రాంభా, చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పరిమెంట్, ఇన్‌స్ట్రూమెంట్ ఫర్ లూనార్ సీస్మిక్ యాక్టివిటీ పేలోడ్లను గురువారం ఆన్ చేసినట్లు ఇస్రో తెలిపింది. ఇవి చంద్రుడిపై ..మిగతా 2లో

# మంత్రిగా పట్నం ప్రమాణస్వీకారం



మహేందర్ రెడ్డితో ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ తమిళిసై

ప్రమాణస్వీకారానికి హాజరైన సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు

గవర్నర్ తమిళిసైతో సీఎం కేసీఆర్ ప్రత్యేక భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 24 (మనం న్యూస్):**

చాలారోజుల తర్వాత తెలంగాణ రాజ్‌భవన్‌లో సందడి నెలకొంది. పట్నంమహేందర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రులు, అధికారులతో కళకళలాడింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి గురువారం మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరయ్యారు. మంత్రి వర్గంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి చోటుదక్కింది. రాజ్‌భవన్‌లో ఆయన మంత్రిగా ప్రమాణాస్వీకారం చేశారు. మహేందర్‌రెడ్డితో గవర్నర్ తమిళిసై ప్రమాణం చేయించారు. అసెంబ్లీ టికెట్‌ను ఆశించిన మహేందర్‌రెడ్డిని రాజీ ఫార్ములాలో భాగంగా మంత్రివర్గంలోకి తీసుకోవాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ బర్తరఫ్తో 2021 మే నుంచి ఖాళీగా ఉన్న స్థానంలో మహేందర్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. కాగా తాండూరు బీఆర్ఎస్ టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డికి కేటాయించిన సంగతి తెలిసిందే. కాగా, పట్నం మహేందర్‌రెడ్డి నాలుగుసార్లు తాండూరు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ప్రభుత్వంలో తొలి రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పట్నం ఫ్యామిలీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. తాండూరుతో పాటు జిల్లాలో కూడా ఆయనకు పెద్ద ఎత్తున అనుచరగణం ఉంది. మహేందర్‌రెడ్డి సతీమణి పట్నం సునీతారెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత జిల్లాల పునర్విభజనలో భాగంగా వికారాబాద్ జిల్లా తొలి జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. తమ్ముడు పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా, సోదరుడి కుమారుడు అవినాష్‌రెడ్డి షాబాద్ జెడ్పీటీసీగా ఉన్నారు. కొంతకాలంగా ఉప్పు నిప్పుగా ఉన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిలను బీఆర్ఎస్ అధిష్ఠానం ఒక్కటి చేసింది. పైలెట్ రోహిత్‌రెడ్డికి సీఎం కేసీఆర్ మరో సారి ..మిగతా 2లో




## తెలుగు సినిమా గర్వపడే క్షణమిది

'నేషనల్ అవార్డ్స్'పై ప్రముఖుల హర్షం

జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రకటనపై సినీ, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలన చిత్ర అవార్డులను (నేషనల్ అవార్డ్స్-2023) కేంద్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం ప్రకటించింది. 2021 సంవత్సరానికిగాను 'పుష్ప: ది రైజ్'లో నటనకు జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' నిలిచింది. 'ఆర్ఆర్ఆర్' పలు విభాగాల్లో అవార్డులు దక్కించుకుంది.

ఉత్తమ నటుడిగా నిలిచి జాతీయ చలన చిత్ర అవార్డు అందుకోనున్న అల్లు అర్జున్‌కు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం వరుస అవార్డులు అందుకున్నందుకు సీఎం అభినందనలు తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు 69వ జాతీయ అవార్డులు ఒక బొనాంజా అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 69వ జాతీయ చలనచిత్ర అవార్డులను పొందిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ నందమూరి బాలకృష్ణ పేరుపేరునా హృదయపూర్వక ..మిగతా 2లో



## పాత బంగ్లాకు వెళ్లేది లేదు

అధికారులకు తెలిపిన రాహుల్

12తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది

వివరాలు.. 2లో

## సెప్టెంబర్‌లో జి20 సదస్సు

కేంద్రకార్యాలయాలకు 3 రోజులు సెలవులు

# పార్టీ కార్యకర్తలపై ఈగ వాలనివ్వను

కాంగ్రెస్‌కు అడ్డా.. తాండూరు గడ్డ

కాంగ్రెస్ నుంచి గెలిచి వెన్నుపోటు పొడిచాడు

ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారు: రేవంత్

తాండూరు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పిసిసి చీఫ్

కొడంగల్ బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక



**వికారాబాద్, ఆగస్టు 24 (మనం న్యూస్):** తాండూరు గడ్డ కాంగ్రెస్‌కు అడ్డా అని.. ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పార్టీకి ద్రోహం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠ చెబుతారని అన్నారు. గురువారం తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఈగ వాలనివ్వనని, కార్యకర్తలపై చేయి వేస్తే ఊరుకునేది లేదన్నారు. నాకు కొడంగల్ ఎంతో.. తాండూరు కూడా అంతేనన్నారు. గజ్వేలు సిద్దిపేటకు మాత్రమే నీళ్లు తెచ్చుకుని.. మన ప్రాంతానికి సీఎం కేసీఆర్ అన్యాయం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ ముదిరాజ్‌లకు ఒక్క సీటైనా ఇచ్చారా?.. ముదిరాజులు ఈ రాష్ట్ర ప్రజలు కారా అని రేవంత్ ప్రశ్నించారు. ఈటలపై కోపం ఉంటే ఇంకో ముదిరాజ్ నాయకుడికి ఇవ్వాల్సిందన్నారు. బీసీ మంత్రి ఈటల రాజేందర్ రాజీనామా చేస్తే మరో రెడ్డికి ఇచ్చారని విమర్శించారు. తొమ్మిది మంది అగ్రవర్ణాల వారు ..మిగతా 2లో




## ఎమ్మెల్యేగా డీకే అరుణ

గద్వాల ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు..

హైకోర్టు సంచలన తీర్పు

ఆలస్యమైనా న్యాయం జరిగింది..

గద్వాల ఎమ్మెల్యే తీర్పుపై డీకే అరుణ హర్షం

02



## మహారాష్ట్రలో జికా కలకలం

జికా సోకిన వ్యక్తిని గుర్తించిన వైద్యులు 2



## హిమాచల్‌ను వదలని ప్రకృతి విపత్తు

కొండచరియలు పడి కుప్పకూలిన పలు భవనాలు 2

నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

వాతావరణ శాఖ హెచ్చరిక

## నేపాల్‌లో లోయలో పడ్డ పర్యాటక బస్సు

ఆరుగు భారతీయ పర్యాటకుల మృత్యువాత 2

### మంచిమాట

తాళంతో పాటే తాళం చెవి కూడా తయారవుతుంది.. అలాగే సమస్యతో పాటు పరిష్కారము కచ్చితంగా ఉంటుంది.. దానిని మనం కనుక్కోవడమే ఆలస్యం

శుభోదయం



## ఖమ్మం సభలో రైతు భరోసా!

27న తెలంగాణలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 24 (మనం న్యూస్):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈనెల 27న తెలంగాణలో పర్యటిస్తారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ చేరుకుని అక్కడి నుంచి హెలికాప్టర్లో భద్రాచలం వస్తారని తెలిపారు. భద్రాచలంలో శ్రీరామచంద్రుని దర్శించుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే 'రైతు గోస.. బీజేపీ భరోసా' బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారని ..మిగతా 2లో

## రేపు కోటి వృక్షార్చన



మంచిరేవులలో మొక్కలు నాటి ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

ఫారెస్ట్ ట్రెక్ పార్ కూడా ప్రారంభం

అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

వివరాలు.. 2లో

## రెండ్రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్



డిఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం

6,500 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 24 (మనం న్యూస్):** పాఠశాల విద్యకు సంబంధించి టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. 6,500 పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాల ..మిగతా 2లో

## 30 మందితో టీటీడీపీ జాబితా సిద్ధం

ఒకటి రెండు రోజుల్లో విడుదల

టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 24 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణ తెలుగుదేశంపార్టీ సిద్ధమైంది. 30 మంది అభ్యర్థులతో మొదటి లిస్టు కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత టీటీడీపీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర నిర్వహిస్తారు. జీహెచ్ఎంసీ పరిధిలో జరగనున్న బస్సు యాత్రలో టీటీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఇటీవలే చంద్రబాబుతో జాబితాపై కాసాని చర్చించారు.

**టీటీడీపీ మొదటి లిస్ట్ అభ్యర్థుల జబితాలో వీరి పేర్లు ఉన్నట్లు సమాచారం**

1. సికింద్రాబాద్... వల్లారపు శ్రీనివాస్
2. ముషీరాబాద్... తలారి శ్రీనివాస్ ముదిరాజ్
3. కుత్బుల్లాపుర్. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

..మిగతా 2లో

# ఎమ్మెల్యేగా డీకే అరుణ

హైదరాబాద్/మహబూబ్ నగర్, ఆగస్టు 24 (మనం న్యూస్): గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి షాక్ తలిగింది. గురువారం ఎమ్మెల్యేగా ఆయన్ని అనర్హుడిగా ప్రకటించింది తెలంగాణ హైకోర్టు. తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ఆయనపై వేటు వేసింది. ఆయన ఎన్నిక చెల్లదంటూ సంచలన తీర్పు ఇచ్చింది. అదే సమయంలో.. ఎన్నికల్లో తర్వాతి మెజార్టీతో ఉన్న డీకే అరుణను (ప్రస్తుతం బీజేపీ) ఎమ్మెల్యేగా ప్రకటించింది. కృష్ణమోహన్‌రెడ్డికి 3 లక్షల జరిమానా. అందులోంచి రూ.50 వేలు డీకే అరుణకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ధర్మవరపు కొట్టం అరుణ.. 2004 నుంచి 2018 మధ్య మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల ఎమ్మెల్యేగా పని చేశారు. 1999లో కాంగ్రెస్ తరపున గద్వాల నుంచి పోటీ చేసి ఓడారామె. 2004లో సమాజ్వాదీ పార్టీ నుంచి నెగ్గిన ఆమె.. ఆపై కాంగ్రెస్లో చేరారు. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు, ఆ తర్వాత రోశయ్య హయాంలోనూ మంత్రిగా పని చేశారు. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె తన బంధువు బండ్ల కృష్ణమోహన్రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. 2009, 2014లో ఆమె కృష్ణమోహన్రెడ్డిని ఓడిచడం గమనార్హం. 2019లో బీజేపీలో చేరిన ఆమె.. సార్వత్రిక ఎన్నికల్లో మహబూబ్ నగర్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2020 సెప్టెంబర్లో బీజేపీ అధిష్టానం ఆమెను భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలిగా ప్రకటించింది. తాజాగా ఈ మధ్యే కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్రావుపై అనర్హత వేటు పడగా, ఆయన స్థానంలో జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా తెలంగాణ హైకోర్టు ప్రకటించింది.

**అందుకే వరుసగా..**

తెలంగాణ హైకోర్టు ఈ మధ్య వరుసబెట్టి అనర్హత పిటిషన్లపై విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. ప్రజాప్రతినిధుల అనర్హత కేసులన్నింటినీ ఈ నెలాఖారులోగా తేల్చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే ఈ పరిణామాలు చోటు చేసుకుంటున్నారు. మంత్రుల కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కేసులతో పాటు పాతిక ఎమ్మెల్యేలు ఇలా అనర్హత వేటు కేసులు ఎదుర్కొంటున్నారు. ఇందులో 90 శాతం పైగా అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. ఆ జాబితాను పరిశీలిస్తే.. అనర్హత కేసుల్లో.. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, దేవరకొండ ఎమ్మెల్యే ఆర్ రవీంద్రకుమార్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్లతో పాటు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, కరీంనగర్ గంగుల కమలాకర్, ధర్మపురి కొప్పుల ఈశ్వర్, హుస్నాబాద్ సతీశ్, మహబూబ్ నగర్ శ్రీనివాస్‌రెడ్డి, నాగర్ కర్నూల్ మర్రి జనార్దన్, కొడంగల్ పట్నం నరేందర్‌రెడ్డి, ఆసిఫాబాద్ ఆత్రం సక్కు, సికింద్రాబాద్ పద్మారావు, ఖైరతాబాద్ దానం నాగేందర్, ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషన్రెడ్డి, దేవరకద్ర ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, వరంగల్ ఈస్ట్ నరేందర్, జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్, మల్కాజిగిరి మైనంపల్లి హన్మంత్, వికారాబాద్ మెతుకు ఆనంద్, నాంపల్లి జాఫర్ హుస్సేన్, పటాన్ చెరువు మహిపాల్‌రెడ్డి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పిటిషన్లు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లుగా సమాచారం.

## ఆలస్యమైనా న్యాయం జరిగింది..

### గద్వాల ఎమ్మెల్యే తీర్పుపై డీకే అరుణ హర్షం



గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై అనర్హత వేటు వేసిన తెలంగాణ హైకోర్టు.. డీకే అరుణను ఎమ్మెల్యేగా ప్రకటించింది. ఈ తీర్పుపై డీకే అరుణ స్పందించారు. తీర్పు ఆలస్యమైనా న్యాయం జరిగినందుకు సంతోషంగా ఉందని అన్నారామె. తీర్పు ఆలస్యమైన న్యాయం జరిగినందుకు సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరు ఈ తీర్పును స్వాగతిస్తారు.. గౌరవిస్తారు. ప్రభుత్వం కూడా బేషజాలకి పోకుండా కోర్టు తీర్పును గౌరవించాలి. కోర్టు ఆర్డర్ కాపీ రాగానే ఎలక్షన్ కమీషనర్, అసెంబ్లీ కార్యదర్శి, స్పీకర్‌ను కలుస్తాను.

# రెండ్రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

విద్యలో 5,089 పోస్టులు, ప్రత్యేక విద్యార్థుల పాఠశాలల్లో 1523 పోస్టుల భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈసారి టీఎస్‌పీఎస్సీ ద్వారా కాకుండా డీఎస్సీ ద్వారానే పోస్టుల భర్తీ చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించి రెండ్రోజుల్లోనే నోటిఫికేషన్, విధివిధానాలను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రెండ్రోజుల్లోనే జిల్లా కలెక్టర్లు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తారన్నారు. ఈ మేరకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యారంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతు న్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది విద్యారంగానికి రూ.29,613 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. గురుకులాల్లో మనందరం గర్వపడేలా సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. కొన్ని గురుకులాలను డిగ్రీ కాలేజీ స్థాయికి అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. గురుకులాల్లో 11,714 పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 5,310 టీచర్ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికే క్రమబద్ధీకరించామని చెప్పారు. అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో మరిన్ని పోస్టులను భర్తీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో 3,140 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. మిగిలిన ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టామన్నారు.

# రేపు కోటి వృక్షార్చన

హైదరాబాద్, ఆగస్టు 24 (మనం న్యూస్): స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 26న నిర్వహించే కోటి వృక్షార్చనను విజయవంతం చేయాలని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా జిల్లాల్లో నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నివర్గాల ప్రజలు కోటి వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటాలని కోరారు. విద్యా సంస్థలు, యువతను భాగస్వాములను చేయాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కోటి వృక్షార్చన సందర్భంగా రంగారెడ్డి జిల్లా చిల్కూర్ ఫారెస్ట్ బ్లాక్ పరిధిలో మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించి, మొక్కలు నాటుతారని మంత్రి తెలిపారు. ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ 360 ఎకరాల వీస్తీర్ణంలో ఈ పార్క్ ను అభివృద్ధి చేసిందన్నారు. అర్బన్ లంగ్ స్పేస్‌లో భాగంగా మానసిక ఉల్లాసం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు సరికొత్త థీమ్‌తో అభివృద్ధి చేసిన ఈ పార్క్ గచ్చిబౌలి నాన్షియల్ డిస్ట్రిక్ట్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ పార్కులో గజీబో, వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్, రాక్ పెయింటింగ్, తదితర సదుపాయాలు కల్పించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 283.82 కోట్ల మొక్కలు నాటామని మంత్రి పేర్కొన్నారు.

# పార్టీ కార్యకర్తలపై ఈగ వాలనివ్వను

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులుగా ఉన్నా నేడు మరో పెద్ద రెడ్డికి ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అసదుద్దీన్‌కు సీఎం కేసీఆర్ ఎం చేశారో ఏమో.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్, మోదీ, అసదుద్దీన్ అందరూ ఒక్కటేనని.. ఓటు ఎవరికేసీనా వారికేసినట్లేనన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించాలని, చేవెళ్ళ సభను విజయ వంతం చేయడానికి అందరూ కృషి చేయాలని రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. ఇదిలావుంటే కొడంగల్ నుంచి బిఆర్ఎస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు కొడంగల్ ఎంపిపి ముద్దప్ప, మున్సిపల్ ఛైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ 115 నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లను వెల్లడించడంతో సీటు రాని నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలో బిఆర్ఎస్ నుంచి సీటు రాని నేతలు బిజెపిలో చేరుతున్నట్టు సమాచారం. మిగతా జిల్లాలో బిఆర్ఎస్ నుంచి సీటు రానివారు కాంగ్రెస్ వైపు వెళ్తున్నట్టు సమాచారం. ఇప్పటికే నకిరేకల్ బిఆర్ఎస్ నేత మాజీ ఎంఎల్ఏ వేముల వీరేశం పోటీ చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. ఉప్పల్ ఎంఎల్ఏ బేతి సుభాష్ రెడ్డికి బిఆర్ఎస్ నుంచి సీటు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఆయన వర్గాలు ప్రకటించినట్టు సమాచారం. స్టేషన్ ఘన్ పూర్ ఎంఎల్ఏ రాజయ్య కూడా సీటు కేటాయించకపోవడంతో బోరున విలపించారు.

## 30 మందితో టీటీడీపీ జాబితా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

4. చార్మినార్.... ఆలీ మస్కథి
5. బహద్దూర్ పుర్... మహమ్మద్ హబిబ్
6. కార్వన్... బండారు వెంకటేష్
7. మలక్ పేట్... విజయ్ రాఠీ
8. ఎల్బీనగర్... ఎస్వీ కృష్ణ ప్రసాద్
9. మహేశ్వరం ... ఎడ్ల మల్లేష్ ముదిరాజ్
10. చేవెళ్ల... పోల్కంపల్లి అశోక్
11. షాద్ నగర్... బక్కిని నర్సింహులు
12. మహబూబ్ నగర్... మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్
13. వనపర్తి... రావుల చంద్రశేఖర్ రెడ్డి
14. కొల్హాపూర్... డా.శ్రీనివాస్ ముదిరాజ్
15. అచ్చంపేట.... మోపతయ్య
16. మునుగోడు.. జక్కిలి అయిలయ్యా యాదవ్
17. కరీంనగర్... గంగాధర కనకయ్య
18. దుబ్బాక... ఇల్లందుల రమేష్
19. మెదక్... పూట్టి రాజు ముదిరాజ్
20. సిద్దిపేట... శ్రీనివాస్ ముదిరాజ్
21. నర్సాపూర్.. హన్మంతు వెంకటేశ్వర్లు ముదిరాజ్
22. మిర్యాలగూడ... బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్
23. సూర్యాపేట... నత్తాల రామిరెడ్డి
24. కోదాడ... సైదేశ్వర్ రావు
25. చెన్నూర్.... సంజయ్
26. పరకాల.... గన్నోజు శ్రీనివాస చారి
27. ఉప్పల్... అశోక్ కుమార్ గౌడ్
28. శేరిలింగంపల్లి... వెంకటేష్ గౌడ్
29. పరిగి.... కాసాని వీరేష్ ముదిరాజ్
30. ఖైరతాబాద్... అరవింద్ కుమార్ గౌడ్

## మంత్రిగా పట్నం ప్రమాణస్వీకారం

(మొదటిపేజీ తరువాయి)



టికెట్ ఇచ్చారు. టికెట్టు కోసం ప్రయత్నించిన పట్నం మహేందర్‌రెడ్డిని బుజ్జగించి క్యాబినెట్ విస్తరణలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. హామీ మేరకు గురువారం.. మహేందర్‌రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిశాక... ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసైతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఇద్దరి పేర్లను కేబినెట్ ప్రతిపాదించి రాజ్‌భవన్‌కు పంపించారు. కానీ గవ్నరర్ మాత్రం వాటిని ఆమోదించలేదు. దీంతో ఈ అంశం ప్రధానంగా ఇద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే పెండింగ్‌లో మరికొన్ని బిల్లులపై కూడా గవర్నర్‌తో కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం దాదాపుగా 20 నిమిషాల పాటు సాగింది. అనంతరం మంత్రులందరితో కలిసి గవర్నర్ గ్రూప్ ఫొటో దిగారు.

## ఖమ్మం సభలో రైతు భరోసా!

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించారు. ధాన్యం కొనుగోలులో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని కిషన్‌రెడ్డి విమర్శించారు. సమగ్రమైన పంటల బీమా పథకం తెలంగాణలో అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్నారు. ఎన్నికల ముందు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పనిముట్ల సబ్సిడీలను కేసీఆర్ సర్కారు ఇవ్వడం లేదన్నారు. సకల సమస్యలకు రైతు బంధు పరిష్కారం కాదన్నారు. లక్షలాది కౌలు రైతులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. మహిళా రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్ కుటుంబానికి లేదన్నారు. తొలి మంత్రివర్గంలో మహిళా మంత్రి లేకుండా ఐదేళ్లు పాలించిన కేసీఆర్‌కు కేంద్రాన్ని విమర్శించే అర్హత లేదన్నారు.

## పని మొదలుపెట్టిన ‘ల్యాండర్ పేలోడ్’లు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకంపనలను, ఉపరితలంపైనున్న ప్లాస్మాలో మార్పులను, ఉపరితల థర్మల్ ధర్మాలను అంచనా వేస్తాయి. దీంతోపాటు రోవర్ మొబిలిటీ కార్యకలాపాలు ప్రారంభమైనట్లు చెప్పింది. చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ప్రొపల్షన్ మాడ్యూల్లోని ‘షేప్’ సాధనాన్ని ఆదివారమే ఆన్ చేసినట్లు పేర్కొంది. ఇది భూమిని పరిశీలిస్తూ.. ఒక గ్రహంపై ఆవాసయోగ్య లక్షణాలు ఎలా ఉంటాయన్నది విశ్లేషిస్తుంది.

**26న బెంగళూరుకు మోదీ..**

‘చంద్రయాన్-3’ ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించేందుకుగానూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 26న బెంగళూరు రానున్నట్లు సమాచారం. ఇస్రోకు చెందిన టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ (ఇస్ట్రాక్) ఇక్కడే ఉంది. నగరంలో మెగా రోడ్ షో నిర్వహించడం ద్వారా ప్రధాని మోదీకి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్.అశోక తెలిపారు. పార్టీ జనరల్ సెక్రెటరీ బీఎల్ సంతోష్ నుంచి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. బ్రిక్స్ సదస్సు దృష్ట్యా ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉన్న ప్రధాని మోదీ.. అక్కడినుంచి గ్రీస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఆ తర్వాత భారత్‌కు చేరుకోనున్నారు.

## మహారాష్ట్రలో జికా కలకలం

ముంబై, ఆగస్టు 24 : దేశంలో జికా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తున్నది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తికి జికా వైరస్ పాజిటివ్‌గా తేలింది. దాంతో సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముంబయి చెంబూర్ సమీపంలోని ఎంవెస్ట్ వార్డులో నివాసం ఉంటున్న 79సంవత్సరాల వ్యక్తికి జికా వైరస్ సోకినట్లు తేలింది. ప్రస్తుతం అతడు పూర్తిగా కోలుకున్నాడని, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారు. సదరు వ్యక్తి జులై 19 నుంచి జ్వరం, ముక్కు మూసుకుపోవడం, దగ్గుతో సహా పలు లక్షణాలు కనిపించాయి. మొదట ఓ ప్రైవేటు వైద్యుడి వద్ద చికిత్స తీసుకున్నాడు. ప్రస్తుతం జికా వైరస్‌కు నిర్దిష్టంగా ఏ చికిత్స లేదు. నొప్పి నుంచి ఉపశమనం కోసం విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. జికా వైరస్‌ను తొలిసారిగా 1947లో ఉగాండాలోని జికా ఫారెస్ట్‌లో తొలిసారిగా గుర్తించారు. 2015లో అమెరికాలో, బ్రెజిల్‌తో పాటు పలు దేశాలకు సైతం వైరస్ సోకింది. ఆఫ్రికా, నైరుతి ఆసియా, పెసిఫిక్ ద్వీపాల్లో జికా వైరస్? కలకలం సృష్టించింది. 2016లో బ్రెజిల్‌లో ఈ వైరస్ కారణంగా సంక్షోభం ఏర్పడగా.. ఆ దేశాన్ని సంక్షోభాన్ని కుదిపేసింది. భారత్‌లో కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోన్రూ కేసులు నమోదయ్యాయి. జికా వైరస్ సాధారణంగా దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఏడిస్ దోమల కారణంగా సోకుతుంది. మనిషిని కుడితే.. జికా సోకే ప్రమాదం ఉంటుంది.

## హిమాచల్‌ను వదలని ప్రకృతి విపత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : ప్రకృతి ప్రకోపానికి హి మాచల్ ప్రదేశ్ ఉలిక్కిపడింది. కొండచరియలు విరిగి పడడంతో భారీగా జనావాసాలు కూడా కుప్పకూలాయి. వరదలతో అతలాకుత లమైన ఈ రాష్ట్రంలో తాజాగా కొండచరియ విరిగిపడటంతో పలు బహుళ అంతస్థుల భవనాలు కుప్పకూలిపోయాయి. శిథిలాల క్రింద చిక్కుకున్నవారిని కాపాడటం కోసం జాతీయ, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు హుటాహుటిన రంగంలోకి దిగాయి. కులుమండీ హైవేపై వందలాది వాహనాలు చిక్కుకున్నాయి. హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు ఇచ్చిన ట్వీట్‌లో కులులలో పరిస్థితి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాణిజ్య భవనం కుప్పకూలిపోవడానికి సంబంధించిన వీడియో తనను తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. అధికారులు ఈ ప్రమాదాన్ని ముందుగానే గ్రహించి, ఈ భవనాన్ని రెండు రోజుల క్రితమే ఖాళీ చేయించారని తెలిపారు. సీనియర్ పోలీసు అధికారి సంజయ్ కుందు మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం జరగలేదన్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఈ భవనాన్ని ఇటీవలే ఖాళీ చేయించామన్నారు. రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో ఇప్పటికే అనేక చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

## నేపాల్‌లో లోయలో పడ్డ పర్యాటక బస్సు

ఖాట్మండ్, ఆగస్టు 24 : నేపాల్‌లోని మాధేష్ ప్రావిన్స్‌లో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు భారతీయ భక్తులతో పాటు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజస్థాన్ నుంచి భక్తులతో వెళ్తున్న బస్సు మాధేవ్ ప్రావిన్స్‌లోని బారా జిల్లాలో సిమారా సబ్ మెట్రోపాలిటన్ సిటీ వద్ద చురియమై ఆలయానికి దక్షిణంగా నదీతీరం వద్ద లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు భారతీయులతో పాటు ఓ నేపాల్ పౌరుడు మృతి చెందాడని, మరో 19 మంది గాయపడ్డారని నేపాల్ అధికారులు తెలిపారు. ఘటన జరిగిన సమయంలో 26 మంది ప్రయాణికులతో పాటు ఓ నేపాలీ సైతం ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుల సమాచారం అందించినట్లు పోలీస్ అధికారి ప్రదీప్ బహదూర్ ఛెత్రి తెలిపారు. ఘటనలో బస్సు డ్రైవర్ జిలామీ ఖాన్‌తో సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు బారా జిల్లా పోలీస్ కార్యాలయ చీఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోబీంద్ర బోగటి తెలిపారు. ప్రమాద సమయంలో డ్రైవర్‌తో పాటు మరికొందరికి గాయాలయ్యాయని, చికిత్స తర్వాత అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. క్షతగాత్రులు మక్వాన్‌పూర్ జిల్లా హెతౌడాలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని వివరించారు. అయితే, నేపాల్‌లో రోడ్డు ప్రమాదాలు సాధారణమే. పేలవంగా ఉన్న రహదారి మౌలిక సదుపాయాలతో పాటు పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతుంటాయి. నేపాల్‌లోని బాగ్మతి ప్రావిన్స్‌లో బస్సు నదిలో పడిపోవడంతో ఎనిమిది మంది మరణించగా.. 15 మంది వరకు గాయపడ్డారు.

## విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. ఉదయం 5 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగిందని వాచ్ మెన్ ఫోన్ చేశాడని షోరూం యజమాని సతీష్ చెప్పారు. షో రూమ్‌లో 500 కొత్త ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, షోరూం వెనకున్న సర్వీస్ సెంటర్‌లో 150 వరకు బైకులు ఉన్నాయని పేర్కొన్నారు. సర్వీస్ వాహనాలు, కొత్త వాహనాలు కలిపి మొత్తం రూ.8 కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని చెప్పారు. కొత్త వాహనాలకు ఇన్సూరెన్స్ పూర్తిగా వస్తుందని తెలిపారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## పాత బంగ్లాకు వెళ్లేది లేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : తుగ్లక్ లేన్‌లోని అధికారిక బంగ్లాకు వెళ్లేందుకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిరాకరించినట్లు పార్టీ వర్గాలు గురువారం ప్రకటించాయి. ఆ బంగ్లాకు తాను వెళ్లనని పేర్కొంటూ పార్లమెంటరీ హౌసింగ్ కమిటీకి ఆయన లేఖ రాసినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని ఇటీవల లోక్‌సభ సచివాలయం పునరుద్ధరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 12తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై తన సమ్మతి తెలియజేయాల్సిందిగా 15 రోజుల గడువు ఇచ్చింది. ఆ గడువు బుధవారంతో ముగిసింది. అయితే, పాత బంగ్లాకు వెళ్లేందుకు రాహుల్ ఆసక్తి చూపలేదని పార్టీ వర్గాలు పేర్కొ న్నాయి. దీంతో పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ ఆయనకు మరో రెండు ఆప్షన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. 7సేదార్‌గంజ్ లేన్, 3సౌత్ అవెన్యూ బంగ్లాలు ఎంచుకోవచ్చని హౌసింగ్ కమిటీ సూచించినట్లు సమాచారం.

## సెప్టెంబర్‌లో జి20 సదస్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : జి20 సదస్సు కారణంగా సెప్టెంబర్‌లో దేశరాజధాని ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. సెప్టెంబరు 9, 10 తేదీలలో జి20 సదస్సు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో సెప్టెంబర్ 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలో ఉన్న అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలూ మూసే ఉంటాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబరు 7 నుంచి 10వ తేదీ వరకు జీ 20 సమావేశాలు కొనసాగనుండగా.. ఆయా సభ్య దేశాల అధినేతల భేటీ మాత్రం 9, 10 తేదీల్లో జరగనుంది. జి20 శిఖరాగ్ర సమావేశం జరిగే మూడు రోజులూ ఢిల్లీ పూర్తిగా మూతపడనున్న సంగతి తెలిసిందే. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఢిల్లీ పోలీసులు కనివిని ఎరుగనిరీతిలో ఆంక్షలు విధించనుండటమే ఈ పరిస్థితికి కారణం. ఆంక్షలకు సంబంధించిన కసరత్తును పోలీసులు ఇప్పటికే పూర్తిచేయడంతో పాటు, వివిధ శాఖలకు సమాచారం కూడా అందించారు. విద్యా బోధనకు ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకోవాలని సూచిస్తున్న పోలీసులు ఆ సదుపాయం ఉన్నాలేకపోయినా పాఠశాలలను మూసేయాల్సిందేని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. వాణిజ్య సముదాయాలు, మాల్స్, మార్కెట్లు, ఇతర కార్యాలయాల కార్యకలాపాలను కూడా ఆ మూడు రోజుల పాటు మూసివేయాలని నిర్ణయించారు. ఏడవ తేదీ అర్ధరాత్రి నుంచి ఆంక్షలు అమల్లోకి రానున్నట్లు ప్రకటించాయి

## తెలుగు సినిమా గర్వపడే క్షణమిది

(మొదటిపేజీ తరువాయి)




అభినందనలు తెలిపారు.

అత్యంత ప్రజాదరణ పొందిన పుష్ప, ఆర్ఆర్ఆర్ సినిమాలకు అవార్డుల పంట పండింది. అల్లు అర్జున్‌కు ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నా. ఆయనకు నా శుభాకాంక్షలు. ‘పుష్ప’ తెలుగు భాషలోనే కాదు అనేక అంతర్జాతీయ భాషల్లో డబ్బింగ్ చేసి ప్రజాదరణ పొందిన సినిమా. ‘ఆర్ఆర్ఆర్’ టీమ్‌కి కంగ్రాట్స్’. – కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో అనేక అవార్డులను సాధించి తెలుగు చలన చిత్ర రంగానికి విశిష్ట గుర్తింపును తెచ్చిన విజేతలందరికీ శుభాభినందనలు. ఉత్తమ నటుడు అవార్డును గెలుచుకున్న అల్లు అర్జున్కు శుభాకాంక్షలు. పలు విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకున్న ‘ఆర్ఆర్ఆర్’, ‘ఉప్పెన’, ‘కొండపొలం’ చిత్రాల దర్శక, నిర్మాతలకు, సాంకేతిక నిపుణులకు... ఉత్తమ విమర్శకుడుగా ఎంపికైన పురుషోత్తమాచార్యులుకు అభినందనలు’’. – టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

జాతీయ అవార్డులకు ఎంపికైన వారందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. తెలుగు సినిమా గర్వపడే క్షణమిది. నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికైన బన్నీ (అల్లు అర్జున్)ని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. – చిరంజీవి

తెలుగు చిత్రాలకు పలు విభాగాల్లో పురస్కారాలు దక్కడం సంతోషంగా ఉంది. అల్లు అర్జున్కు ఉత్తమ నటుడు అవార్డు రావడం హర్షణీయం. ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి అభినందనలు. – పవన్ కల్యాణ్

ఇదొక సిక్సర్. నేషనల్ అవార్డ్స్‌కు ఎంపికైన సందర్భంగా ’ఆర్ఆర్ఆర్’ చిత్ర బృందానికి కంగ్రాట్స్. జ్యూరీకి థ్యాంక్స్’’. – రాజమౌళి.

కంగ్రాట్స్ అల్లు అర్జున్ బావ. ‘పుష్ప’ సినిమాకు పొందే అవార్డులకు నువ్వు అర్హుడువి. – ఎన్టీఆర్

కంగ్రాట్స్ డియర్ అల్లు అర్జున్. జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించారు. – సూర్య.

## ఉన్నత పాఠశాలలో చంద్రయాన్- 3 విజయోత్సవ సంబరాలు



తొగుట, ఆగస్టు 24, మనం న్యూస్: చందమామపై భారత్ చెరగని ముద్ర వేసింది. చారిత్రక ఘట్టంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తుండగా కోట్లాది భారతీయుల ప్రార్థనలు ఫలించగా చంద్రయాన్ – 3 విజయవంతమైన సందర్భంగా గురువారం తొగుట మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ రోదసీరంగంలో భారతదేశం అత్యున్నతమైనటువంటి మైలు రాయిని చేరుకుందని, ప్రపంచంలోని అగ్రరాజ్యాల స్థాయికి చేరుకొని భారతదేశం తన సత్తా చాటిందని, చంద్రునిపై విక్రమ్ ల్యాండర్‌ను అత్యంత చౌక ఖర్చుతో పంపిన మన శాస్త్రవేత్తల కృషి చాలా గొప్పదని, వారి స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పంపొందించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భగవాన్, మనోజ్, శ్రీపాల్, మురళీధర్, మల్లేశం, రామచంద్రం, సుఖేందర్‌రెడ్డి, కాత్యాయని దేవి, ఆంజనేయులు, జి. శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి



నంగునూరు, ఆగస్టు 24, మనం న్యూస్: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో రైతులకు సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్లు పంపిణీ చేసి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఆరుతడి పంటలను ప్రోత్సహించడానికి సబ్సిడీపై స్ప్రింక్లర్లను అందిస్తుందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో మండల వ్యాప్తంగా 90 శాతం సబ్సిడీపై ఈ ఏడాది 252 మందికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ కుమార్, మాజీ ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, ఆయిల్‌పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు కిష్టారెడ్డి, నాయకులు కోల రమేష్ గౌడ్, రాజు గౌడ్, వెంకట్‌రెడ్డి, పరమేశ్వర్, వేణు, ఐలయ్య పాల్గొన్నారు.

## మానవహారంతో సెకండ్ ఏఎన్ఎంల నిరసన

- ఏఎన్ఎం నోటిఫికేషన్ ప్రతుల దగ్ధం




సిద్దిపేట అర్బన్, ఆగస్టు 24, మనం న్యూస్: తమ డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన సమ్మె గురువారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు ఏఐటియుసి నాయకులతో కలిసి స్థానిక బిజేఆర్ చౌరస్తా వద్ద మానవహారంగా నిలబడి నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు అనేక సేవలు అందించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మూడవ సానంలోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న తమను పర్మినెంట్ చేయాలని, ఏఎన్ఎంల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌లు రద్దు చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, సెకండ్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న కర్ణాటక బీజేపి ఎమ్మెల్యే

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు



కొమురవెల్లి, ఆగస్టు 24, మనం న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి వారిని కర్ణాటక రాష్ట్ర తీర్థహళ్లి ఎమ్మెల్యే సిద్దు సవాడి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల కోసం బీజేపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి బీజేపి నుండి ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలు పర్యటించే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విచ్చేసామన్నారు. నియోజకవర్గంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బెజాడ బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, దండాల లక్ష్మారెడ్డి, ఎక్కల్దేవి మధు, మల్లేశం పాల్గొన్నారు.

# కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలి

- మల్లన్నకు ముడుపు కట్టిన ఎమెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి
- భారీ బైక్ ర్యాలీతో వచ్చిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- జనగామ టికెట్ ముత్తిరెడ్డికి కేటాయించాలని ర్యాలీ

కొమురవెల్లి, ఆగస్టు 24, మనం న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద గంగరేని చెట్టుకు గురువారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మూడవసారి కే



సీఆర్ ముఖ్యమంత్రి కావాలని మల్లన్నకు ముడుపు కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో



ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, కేసీఆర్ నాకత్వంలో అన్ని జిల్లాల్లోని మండలాల్లో, గ్రామాల్లో అభివృద్ధి సాగిందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు ఏదో ఒక రూపంలో అందుతున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మరోసారి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. జనగామ నియోజవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలు తనను గెలిపించుకున్నారని, ఇక్కడి ప్రజలకు ఎంత అభివృద్ధి జరిగిందో అందరికి తెలుసన్నారు. కానీ కొంతమంది దుష్టశక్తులు కేసీఆర్‌కు తనపై తప్పుడు విషయాలు చెబుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో తాను చేసిన అభివృద్ధి అంతా సీఎం కేసీఆర్‌కు తెలుసునని, కాబట్టి ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా సరే అన్నారు. గతంలో కూడా తనపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నో ఆరోపణలు చేశాయని, అవన్నీ పట్టించుకోకుండా రెండుసార్లు పార్టీ టికెట్



ఇచ్చి నియోజకవర్గానికి పంపిస్తే స్థానిక ప్రజలు నన్ను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. కాబట్టి అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ కో ఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి, జెడ్పిటిసి మల్లన్న ఆలయ ఛైర్మన్ గీస బిక్షపతి, ఆలయ డైరెక్టర్ రఘువీరారెడ్డి, చేర్యాల ఏఎంసి ఛైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్, ఎంపిపి తలారి కీర్తన కిషన్, చేర్యాల ఎంపిపి కర్ణాకర్, బిఆర్ఎస్ నాయకులు మేక సంతోష్, మంద యాదగిరి, కొమురవెల్లి మండల తెరాస కార్యకర్తలు, నాయకులు పుట్ట కనకరాజు, మెరుగు స్వామి, పచ్చిమడ్ల స్వామి, తాళ్లపల్లి లింగం, సర్పంచ్‌లు కర్ణాకర్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలి

- నిరుపేదలకు బిఆర్ఎస్ ఒరగబెట్టింది ఏమీ లేదు
- టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్‌కుమార్‌రెడ్డి

మిరుదొడ్డి, ఆగస్టు 24, మనం న్యూస్: అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పూర్తి చేయాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల చెప్యాల, లింగుపల్లి గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తూ తహసీల్దార్ గోవర్ధన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి నిరుపేదలకు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బీజేపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు గడుస్తున్న ప్పటికీ మిరుదొడ్డి మండలంలో డుబుల్ ఇండ్లు నిరుపేదలకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అల్వాల చెప్యాల చౌరస్తా, మల్లుపల్లి, మోతె, భూంపల్లి గ్రామాల్లో నిరుపేదలకు పంచిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయ కుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర




వ్యాప్త ఆందోళనలు చేపడుతామన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి బిఆర్ఎస్, బీజేపి పార్టీలకు గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాం లో జరిగిన అభివృద్ధి తప్ప ఇతర పార్టీల వల్ల జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు భూపాల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కాసులాబాద్ రాజు, జోగ్గారి భాస్కర్, వెంకట్‌గౌడ్, కనకారెడ్డి, గుట్టల్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- టిపిటిఎఫ్ కార్యవర్గ సభ్యులు పొన్నమల రాములు

మిరుదొడ్డి, ఆగస్టు 24, మనం న్యూస్: ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ కార్యవర్గ సభ్యులు పొన్నమల రాములు కోరారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె, చిట్టాపూర్, భూంపల్లి, ఖాజీపూర్, వీరారెడ్డిపల్లి, జంగపల్లి, మాదన్నపేట, అక్బర్‌పేట, రామేశ్వరంపల్లి, నిజాంపేట, ఎనగుర్తి, పోతారెడ్డిపే ట్, తాళ్లపల్లి, నగరం గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో బడ్జెట్‌కు 12 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి కేవలం ఆరుశాతం నిధులు మాత్రమే కేటాయించి బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుం దన్నారు. 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు, ఆరేళ్లుగా బదిలీలు నిర్వహించకపోవడంతో చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్‌ల ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో కనీస వసతులు కల్పిస్తూ ప్రతి పాఠశాల సర్వీస్ పర్సన్‌లను నియమించాలని కోరారు. లేనిపక్షంలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు సతీష్‌రెడ్డి, మల్లేశం, శివాజీ, రాములు, నాగరాజు, రాములు, చంద్రం, మహేష్ ఉన్నారు.



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం

మిరుదొడ్డి, ఆగస్టు 24, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మాదూరి నరేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పంజాల వెంకట్ గౌడ్, జనరల్ సెక్రటరీగా స్వామి, ఎస్సీ విభాగంగా రాంచంద్రం, ఓబిసి అధ్యక్షులుగా శ్రీను, పర్శరాములు, యూత్ అధ్యక్షులుగా నాగభూషణం, మీడియా ఇంచార్జ్‌గా సత్యానారయణ, బూత్ లెవల్ ఏజెంట్‌గా బాల్‌రాజుతోపాటు తరుణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా



చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పితే బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్యాల రాజు, రాజయ్య, స్వామి, అశోక్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- కెనరా బ్యాంక్ మేనేజర్ హరీష్




నంగునూరు, ఆగస్టు 24, మనం న్యూస్: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కెనరా బ్యాంకు మేనేజర్ అన్నారు. పాలమాకుల, రాజ్‌గోపాల్‌పేట, బద్దిపడగ పాఠశాలల్లో చదిదే 6, 7, 8వ తరగతిలోని ఆరు మంది ఎస్సీ విద్యార్థులకు కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 2500 చొప్పున ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాన్ని అందించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగినపుడే వారి తల్లిదండ్రులకు, విద్యను బోధించిన ఉపాధ్యాయులకు మంచిపేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతోపాటు కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



చేర్యాల, ఆగస్టు 24, మనం న్యూస్: విద్యుత్ షాక్‌తో యువకుడు మృ తి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని సూరారంలో చోటు చేసుకుంది. కు టుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన కడారి రామస్వామి (37) బతుకుదెరువు కో సం హైదరాబాద్‌లోని రసూల్‌పురాలో నివాసముంటూ సూరారంలోని ఓ వై న్స్‌లో తినుబండారాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆ వైన్స్ ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఫెన్సింగ్‌కు ఉన్న ఫ్లెక్సీని తీస్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలో పడిపోగా వెంటనే గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన ట్లు వైద్యులు తెలిపారు. రామస్వామి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

## మల్లన్న సాగర్‌ను సందర్శించిన నాగాలాండ్ ఐఏఎస్ అధికారులు

- వివరాలు తెలిపిన ఎస్ఈ వేణు



తొగుట, ఆగస్టు 24, మనం న్యూస్: తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో నిర్మించిన మల్లన్న సాగర్ ప్రాజెక్టును గురువారం నాగాలాండ్ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించారు. ఫీల్డ్ ఎక్స్‌పోజర్ అండ్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రాష్ట్రంలో అభివృద్ధి చేసిన నీటి పారుదల వ్యవస్థను అధ్యయనం చేయడంలో భాగంగా నాగాలాండ్ రాష్ట్రానికి చెందిన 20 మంది ఐఏఎస్ అధికారుల బృందం మల్లన్న సాగర్‌ను సందర్శించినట్లు అధికారులు ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు విశేషాలు, గోదవరి నుండి నీటిని ఎత్తిపోసేందుకు నిర్మించిన లిఫ్టల శ్రేణి, ఇందులోని పంప్‌హౌజ్‌లు, సొరంగాలు, కాలువల వంటి తదితర అంశాలను వారికి ఎస్ఈ వేణు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రష్ట్రంలో ఆయకట్టుతోపాటు తాగునీటి వ్యవస్థ, భూగర్భ జలాల మట్ట పెరగడం, వ్యవసాయ ఉత్పత్తిలో వృద్ధికి కారణమైన గోదావరి నీటితోట్యాంకుల పోషణ గురించి వివరించారు. ప్రాజెక్టు నిర్మాణ పద్ధతి, వ్యయం, భూ సేకరణ, భూములకు పరిహారం వంటి విధానాల గురించి ఉన్న సందేహాలను తెలుసుకోవడానికి ఆసక్తి కనబరిచారు. రిజర్వాయర్‌లో పెరుగుతున్న చేపలు, ఆక్వాకల్చర్‌తోపాటు ప్రాజెక్టు గురించి ఇతర వివరాలు స్థానికుల నుండి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్టు పరిశీలన ద్వారా తాము ఎన్నో విషయాలు నేర్చుకున్నామని, తెలంగాణ రాష్ట్రంలో అవలంభిస్తున్న విధానాలను గుర్తించామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్లు ఎస్ఈ వేణు, ఈఈ వెంకటేశ్వర్‌రావు, డిఈఈ శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు





తొగుట, ఆగస్టు 24, మనం న్యూ స్: పొలం పనులు చేస్తుండగా దాహం వేయడంతో తాగడానికి మంచినీళ్ల పడుతుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మరణించిన సంఘటన తొగుట మండలంలోని కాన్గల్ గ్రామం లో గురువారం చోటు చేసుకుంది. తొ గుట పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన మహిళా రైతు కర్రోల్ల ఎల్లవ్వ (52) ఎప్పటిలాగే తన వ్యవసాయ పొలం పనుకు వెళ్లింది. తాగడానికి నీళ్ల కోసం పక్కనే ఉన్న మల్లేశం వ్యవసాయ పొలంలోని బావి వద్ద బోరు నీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు పైప్ విరిగిపోవ డంతో బావిలో పడింది. ఎల్లవ్వకు ఈత రాకపోవడంతో అక్కడే మరణించింది. ప్రమాద విషయం తెలియడంతో పక్కనే ఉన్న వారు వెళ్లి చూడగా అప్పటికే ఆమె మృతి చెందింది. ఎల్లవ్వ భర్త ఐలయ్య రెండేళ్ల క్రితం, మనువడు అనిల్ (14) నెల క్రితం ఉరి వేసుకొని మరణించగా నేడు ప్రమాదవశాత్తు ఎల్లవ్వ మరణంతో వారి కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. అనంతరం సిద్దిపేట ప్రభుత్వాసు పత్రికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరతలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వై స్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొ ఛిమురయ్య, సర్పంచ్‌ల ప్రేమల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అ ధ్యక్షులు కంకణాల నర్సింలు, నాయకులు ప్రశాంత్, రాజిరె డ్డి, కర్నాకర్, స్వామి, వార్డు సభ్యులు తదితరులు వారి కు టుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

4 మనం | Follow : @Manamnews | శుక్రవారం | హైదరాబాద్ | 25 08 2023 | www.manamnews.com | epaper.manamnews.com | వరంగల్

# రాజయ్య అనుచరులను అవమానపరిస్తే ఊరుకునేది లేదు

- కడియం శ్రీహరి అధికారులను బెదిరిస్తున్నారు
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాం
- జడ్పిటిసి మారపాక రవి



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 24, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ టికెట్టు కడియం శ్రీహరికి అధిష్టానం గుర్తించి రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అందించారని నియోజకవర్గానికి మొదటిసారిగా వస్తున్న సందర్భంలో నియోజకవర్గంలోని ఎమ్మెల్యేకు గాని, ప్రజాప్రతినిధులకు, ఇతర నాయకులకు చెప్పకుండా వచ్చి ఫ్లెక్సీల లో కనీసం మా ఫోటోలను కూడా పెట్టకుండా సభ నిర్వహించుకున్నారని వేలాది మందిలో కనీసం మా పేరు కూడా తీయలేదని ఇది సరియైన విధానం కాదని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళతామని స్టేషన్ ఘన్పూర్ జడ్పిటిసి మారపాక రవి అన్నారు. మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాయి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ ఇక్కడ పని చేస్తున్న నాయకులను గుర్తించకపోవడం సరియైన విధానం కాదని ఆనాడు రాజయ్యకు టికెట్ వస్తే కడియం శ్రీహరి దగ్గరికి వెళ్లి కలిసి ప్రచార సభలలో పాల్గొనే విధంగా మాట్లాడారని కనీసం ఈరోజు ఆయన దగ్గరికి వెళ్లలేదని దళితులంటే ఆయనకు అంత చులకన భావం ఏర్పడిందని అదేవిధంగా ఉన్నతాధికారులను కడియం శ్రీహరి బెదిరిస్తున్నాడని కానీ ఎమ్మెల్యే డిసెంబరు ఆరో తారీఖు వరకు ఉంటారని ప్రతి కార్యక్రమంలో పాల్గొంటారని ఇది కడియం శ్రీహరికి తెలియదా అంటూ ఆయన అన్నారు రాజయ్యను గాని మమ్మల్ని గాని అవమానపరిచే విధంగా చర్యలు ఉంటే రాజయ్య తీసుకునే నిర్ణయానికి మేము ఆయనతో కట్టుబడి ఉంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీలు ఎంపీపీలు ఐదు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త



స్టేషన్ ఘన్పూర్, ఆగస్ట్ 24, మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ నుండి చిలిపి పనుల రాజయ్య బదులు ఎన్ కౌంటర్ల కడియం అభ్యర్థి రావడం తప్ప నియోజక వర్గంలో ఒరిగింది లేదు ఘనపూర్ నియోజక వర్గ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక సతీష్ అన్నారు. కడియం శ్రీహరి మళ్ళీ గెలిస్తే నియోజక వర్గంలో అక్రమ కేసులు అనగాదొక్కడం వంటి కార్యక్రమాలు వారి అనుచరుల భూ కబ్జాలు, ఎదురు తిరిగిన వారిని అనగదొక్కడం వంటివి చేస్తారు. శ్రీహరి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో 9 సంవత్సరాలు మంత్రిగా ఉండి, అలాగే తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా ఉండి 4 సంవత్సారాలు విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కనీసం నియోజక వర్గంలో అడుగు పెట్టింది లేదు, అలాగే ఎమ్మెల్సీ గా ఉండి చేసింది ఏమి లేదు, ఇప్పుడేమో కొత్తగా మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తామని చెప్పడం, 2 సంవత్సరాల్లో అభివద్ధి అంటే ఏంటో చూపిస్తానని చెప్పడం విడ్డూరం. ఘనపూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని చేయలేదు, ఘనపూర్ మండల కేంద్రములోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నేషనల్ హైవే ఏర్పాటు వల్ల ఘనపూర్ ప్రజల బ్రతుకుల మీద పొట్ట కొట్టింది మీరు కాదా, దాదాపు 13 సంవత్సారాలు మంత్రిగా ఉండి మీరు చేసిన అభివద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మీరు మంత్రీగా ఉండి అభివద్ధి కంటే ఎక్కువ ఎన్కౌంటర్ చేయించారని, మీ నాయకులే చెప్పారని అన్నారు. ఇప్పుడు మళ్లీ మీరు ఎమ్మెల్యే గా గెలిస్తే అభివద్ధి మాట దేవుడెరుగు ప్రతి పక్షాలను, మీకు ఎదురు మాట్లాడిన వారిని, అక్రమ కేసులు పెట్టించి కక్ష సాధింపు చర్యలు చేస్తారని, ప్రజలు భయుభ్రాంతులకు గురవు తున్నారు. మీరు ఎప్పుడైనా సామాన్య ప్రజల, పేద ప్రజల, కుటుంబాల వారి ఇండ్లల్లో జరిగే శుభ కార్యాల్లో గానీ వేరే ఇతర కార్యక్రమాలకు వెళ్ళారా అని అడుగుతున్నాం. కనీసం పార్టీ కార్యకర్తలను దగ్గరగా తీసుకొని మాట్లాడతారా అని అడుగుతున్నా. ఒక నియంతల వ్యవహరిస్తారని మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం సంపత్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ కోలా శ్రీనివాస్ గౌడ్, కలకొలా రఘు, నీల రాకేష్, జంపాల శ్రీనివాస్, పొన్న శేఖర్, గుర్రం సోమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## మరికాల ఇసుక సొసైటీలో అక్రమాలు

- తహసిల్దార్కు ఫిర్యాదు చేసిన లక్ష్మీనగరం గిరిజనులు



వెంకటాపురం నుగూరు, ఆగష్టు 24, మనం న్యూస్ : మండల పరిధిలోని మరికాల ఇసుక సొసైటీలో గోదావరిలో ఇసుక సేకరణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగరం గిరిజనులు ఆరోపించారు. గోదావరి నుండి రేజింగ్ కాంట్రాక్టర్ ఇసుకను నేరుగా టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని వారు ఆరోపించారు. లక్ష్మీ నగరం గ్రామంలో 98 గిరిజన కుటుంబాలు ఉన్నాయని, మా కోసం మరికాల ఇసుక సొసైటీని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇసుక సొసైటీ సభ్యులతో సదర్ రేజింగ్ కాంట్రాక్టర్ కుమ్మక్కై ఏదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ గోదావరిలో ఇసుకను దోపిడీ చేస్తున్నాడని వారు ఆరోపించారు. మా గిరిజనుల పొట్ట కొడుతూ సదరు కాంట్రాక్టర్ లబ్ధి పొందుతున్నాడని వారు వాపోయారు. కూలి పనుల మీదనే జీవనాధారం సాగిస్తున్న తమకు ఇసుక ర్యాంపుల్లో యంత్రాల వినియోగ కారణంగా తమకు ఉపాధి లేకుండా పోయిందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపులు కూలి పనులు లేక తాము బయట పనులకు కూలికి వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. బయట ప్రాంతంలో లారీ ఇసుకను లోడింగ్ చేసినందుకు 900 రూపాయలు చెల్లిస్తుండగా, తమకు ఈ ర్యాంపు వద్ద సొసైటీ సభ్యులు, రేసింగ్ కాంట్రాక్టర్ కేవలం 600 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని వారు వాపోయారు. అదేమని ప్రశ్నిస్తే గ్రామపంచాయతీ అభివద్ధికి వంద రూపాయలు, గ్రామంలో గుడి నిర్మాణం నిమిత్తం మరో వంద రూపాయలు, ఇతర ఖర్చుల నిమిత్తం వంద రూపాయలు మినహాయిస్తున్నట్లు సొసైటీ సభ్యులు తెలుపుతున్నారని లక్ష్మీనగరం గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులను దోచుకుంటూ ఇసుకను యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్న గిరిజనేతర కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలని, అతడికి వత్తాసు పలుకుతున్న సొసైటీ సభ్యులపై సైతం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. యంత్రాల ద్వారా ఇసుక ర్యాంపులో యదేచ్ఛగా టిప్పర్ల సహాయంతో తోలుతున్న ఇసుకతోలకాలపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఈ మేరకు గురువారం వెంకటాపురం తహసిల్దార్ కు లక్ష్మీనగరం గిరిజనులు వినతి పత్రం సమర్పించారు.

## తండాకు బిటి రోడ్డు వేయాలంటూ నిరసన



నర్మెట్ట, ఆగస్టు 24, మనం న్యూస్ : నర్మెట మండలంలోని రత్న తండాకు బిటి రోడ్డు వేయాలంటూ తండావాసులు గురువారం నిరసన తెలిపారు. ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని రత్నాతండా వాసులు ఏ అవసరం వచ్చినా ఆగాపేట మీదుగా మండల కేంద్రానికి చేరుకుంటారు ఈ క్రమంలో నిరసన చేపట్టిన వారు గురువారం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తండాకు రోడ్డు లేక ఇబ్బందులను ఎదు ర్కొంటున్నామని గతంలో చాలాసార్లు ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్ ఎంపీడీవో ఎంఆర్ఓతో పాటుగా పలువురి ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని తెలిపారు ఏదైనా జరగరానిసంఘటన జరిగినా పండించిన పంటలను మార్కెటుకు తరలించాలన్న వస్తువులు కొనుగోలు చేయడానికి వాహనం రాలేని పరిస్థితి నెలకొని ఉందని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు తాము బతుకుతున్నది తెలంగాణలోనా లేక అడవుల్లోనా అర్థం కాకుండా ఉందని అన్నారు ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం గెలిచాక మరిచిపోవడం పరిపాటిగా మిగిలింది తమ తండాలోని గుడి ముందు ప్రమాణాలు చేసి గెలిచిన నాయకులు సైతం మర్చిపోవడం బాధాకరంగా ఉంది ఇప్పటికైనా నాయకులు అధికారులు తక్షణం స్పందించి కేవలం రెండు కిలో మీటర్ల బీటీ రోడ్డు వేయించి తమను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, విజయ ప్రతాప్, నాయకులు సల్మాన్ రెడ్డి, రత్నతండా వాసులు రమేష్, కాలరాం బాలు, ప్రవీణ్, మంగ్యాచంద్రు, సక్రు, పంతులు, దూదియా, రెడ్యా హనుమంతు, రాజా, తుకారం, భీమ్లా, చందర్, మంగ్యా , అంజి, రత్నా, మహేందర్, హరి, పద్మ, లక్ష్మీ, రుకమ్మ, బూలి, శాంతమ్మ, లలిత, రాజమణ, ప్రారంభ, సత్యమ్మ, తుని రుక్కు, సరిత, రమ, బద్రి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటా సర్వే కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్



శాయంపేట, ఆగస్టు 24, మనం న్యూస్ : మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు నిర్వహిస్తున్న ఇంటింటా సర్వే కార్యక్రమంలో వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఎవరింటికి ఏ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ ఏర్పడిన తరువాత దేశంలో ఎక్కడ లేని విదంగా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన పేద ప్రజలకు అందిస్తున్నారు.తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలియజేశారు. ఈలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ పార్టీని ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం శాయంపేట కేంద్రానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 299400 విలువగల చెక్కులను లబ్దిదారులకు నేరుగా అందించారు. 505580 విలువగల కల్యాణలక్ష్మి చెక్కులను సంబంధిత కుటుంబ సభ్యులకు అందించారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన సిరిపురం కొమురమ్మ అనారోగ్యంతో చికిత్స పొందగ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 100000 నేరుగా అందించారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా అందుస్తున్న లైసెన్స్ లను యువకులకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలను ఆశించే పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



నర్మెట్ట, ఆగస్టు 24, మనం న్యూస్ : పంటలను ఆశించే పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు జాగతి ప్రాజెక్టులో భాగంగా బేయర్ క్రాప్ సైన్స్, ఎల్డిసి ఆధ్వర్యంలో మండలంలోని గుంటూరు పల్లి లో గురువారం ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు పతిని ఆశించే పురుగుల్లో ముఖ్యమైనది గులాబీ రంగు పురుగు దాని ఉనికి కలిగించే నష్టం లింగాకర్షణ బుట్టల ఏర్పాటు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు పత్తి విత్తనం విత్తిన 45 రోజులలో పురుగులు ఆశించే అవకాశాలు ఉన్నందున అమర్చిన బుట్టలను గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు ఉదయం సాయంత్రం సమయాలలో మాత్రమే వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో మందుల పిచికారి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా 170 మంది రైతులకు ఒక్కొక్కరికి 10 బుట్టలు ఉచితంగా అందజేశారు కార్యక్రమంలో మేయర్ క్రాప్ సైన్స్ రీజనల్ మేనేజర్ వి రాజశేఖర్, మేనేజర్ లక్ష్మీనారాయణ, ఎల్డిసి ప్రతినిది చిట్టిమల్లె అఖిలేష్, ఏఓ ధరావత్ సంతోషి, ఏఈఓలు భూక్య అనిత, ఎస్ బినా, రైతులు వేలంగిని రెడ్డి, జ్యోతి రెడ్డి, చిన్నపరెడ్డి సుమన్ రెడ్డి, పాపిరెడ్డి, బాల్ సింగ్, సంపత్ తో పాటు 200 మంది రైతులు పాల్గొన్నారు

## తీజ్ ఉత్సవాలలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్



హసన్పర్తి, ఆగస్టు 24, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ లోని రామారంలో బుధవారం నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరు రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, కార్పొరేటర్లు రజిత వెంకటేశ్వర్లు, దివ్యరాణి రాజు నాయక్ మండల పార్టీ అధ్యక్షులు రజిని కుమార్ నాయకులు రఘు బంజారా నాయకులు అజ్మీర రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాలిన గాయాలతో మహిళ మృతి



శాయంపేట, ఆగస్టు 24 , మనం న్యూస్ : ఏంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మతి చెందిన సంఘటన పెద్ద కోడెపాక గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ డి దేవేందర్ వివరాల ప్రకారం మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన మంద ప్రమీల 45 జూలై 12న వంట చేసుకోవడానికి కట్టెల పొయ్యిలో పెట్రోల్ పోసి అంటించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆమె చీర కొంగుకి మంటలు అంటుకొని ఒళ్లంతా గాయాలయ్యాయి. దగ్గరలో ఉన్న స్థానికులు వెంటనే ఎంజిఎం ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటినుండి చికిత్స పొందుతూ ఆగస్టు 23 న మతి చెందిందని తెలిపారు. మతురాలి కుమారుడు మంద నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసిన చేపూరి వినోద్



స్టేషన్ఘన్పూర్, ఆగస్టు 24, మనం న్యూస్ : స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం చాగల్లు గ్రామానికి చెందిన చేపూరి వినోద్ దరఖాస్తు చేసుకున్నారు హైదరాబాదులోని గాంధీభవన్లో ఆయన తమ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటున్నారని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశానని నిరుపేదల కోసం అనేక పోరాటాలు చేశానని గ్రామాలలో పార్టీ ప్రతిష్ట కోసం ఎంతో కషి చేశానని గతంలో గెలిచిన ఎమ్మెల్యేల కోసం నా వంతుగా కషి చేశానని ఆయన తెలిపారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ నాకు అందిస్తే తప్పకుండా గెలుస్తానని టిఆర్ఎస్ పైన ఘన విజయం సాధిస్తామని నిత్యం కార్యకర్తలకు ప్రజలకు పార్టీకి సేవ చేస్తూ ఉంటానని అధిష్టానం నన్ను గుర్తించాలని ఆయన కోరారు.

## ధరణి ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి



కాటారం, ఆగస్టు 24, మనం న్యూస్ : కాటారం తహసిల్దార్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ట్రెస్సా నాయకులను ధరణి (ఎఫ్టిఎస్) ఆపరేటర్లు తమ సమస్యలను సమస్యలను పరిష్కరించాలని ఎఫ్టిఎస్ లు జిల్లా నాయకులను గురువారం కోరారు. ట్రెస్సా నాయకులు సానుకూలంగా స్పందించి, ధరణి ఆపరేటర్ల సమస్యలను తమ సంఘం తరపున ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే గండ్రకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ గజ్జి రమేష్



టేకుమట్ల, ఆగస్టు 24, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఆరేపల్లి గ్రామ సర్పంచ్ గజ్జి రమేష్ యాదవ్ గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి భూపాలపల్లికి టిఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే టికెట్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గట్ల నర్సింగాపూర్ వాసి అనుమానాస్పద మృతి



భీమదేవరపల్లి, ఆగస్టు 24, మనం న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నీలిగొండ వీరాంజన్ తండ్రి పేరు ఎల్లయ్య, వయసు 32 సంవత్సరాలు, కులము మంగళి,వత్తి, గట్ల నర్సింగాపూర్ గ్రామం కు చెందిన వీరాంజన్ వాళ్ల అమ్మ నాన్న ఊరెళ్ళి ఇంటికి తిరిగివచ్చి తలుపు తీసి చూసేసరికి తన కుమారుడు ఇంటి దూలానికి ఉరేసుకొని అనుమానస్పదంగా చనిపోయి ఉన్నాడు. క్రింద రక్తపు మరకలు, కాళ్లకు రక్తం మరకలు ఉన్నాయి ఇట్టి కేసును తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్సై సాయి బాబు పేర్కొన్నారు.

# హుజూర్‌నగర్‌లో లక్ష్మీ సీడ్స్ కేంద్రంగా నకిలీ పురుగుల మందుల విక్రయాలు

- సుమారు రూ. 50లక్షల విలువైన అనుమతులు లేని పురుగుల మందులు సీజ్
- వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో విచారణ

హుజూర్‌నగర్, ఆగస్టు 24, (మనంన్యూస్): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న లక్ష్మీ సీడ్స్ ఫెర్టిలైజర్స్ దుఖాణం కేంద్రంగా అనుమతులు లేకుండా ప్రముఖ కంపెనీలకు చెందిన కలుపు, పురుగుల మందు, తెగులు నివారణ మందులను విక్రయిస్తున్నట్లుఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఆరోపించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం పట్టణంలోని లక్ష్మీ సీడ్స్ షాపుకు సంబంధించిన 2 గోడౌన్‌లలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. మండల వ్యవసాయాధికారి స్వర్ణ తెలిపిన వివరాల ప్రకారం 2గోడౌన్‌లలో 6కంపెనీలకు చెందిన ఎటువంటి రషీద్‌లు లేకుండా కంపెనీ ప్రతినిధుల ప్రమేయం లేకుండా సుమారు రూ. 50లక్షల విలువైన అనుమతులు లేని పురుగుల మందులను గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. సంబంధిత షాపు యజమాని అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో సంప్రదించగా నేను లోకల్‌లో లేనని వాటికి సంబంధించిన పూర్తి వివరాలు, రషీద్‌లు మీకు అందజేస్తానని తెలిపారని అధికారులు తెలియజేశారు. ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీ సీడ్స్‌కు సబంధించిన గోడౌన్‌లో అనుమతులు లేని పురుగుల మం దులు గుర్తించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ విచారణలో మండల వ్యవసాయాధికారి స్వర్ణ, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఆర్ఐ షరిష్, ఏఈవో నరేష్, ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.





# ఇస్రో శాస్త్రవేత్త సుష్మా తల్లిదండ్రులకు ఘనసన్మానం



గరిడేపల్లి, ఆగస్టు 24, మనంన్యూస్: భారతదేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించేలా చంద్రయాన్- 3 విజయంలో కీలక పాత్ర పోషించిన సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇస్రో శాస్త్రవేత్త బండ సుష్మా తల్లిదండ్రులకు నేరేడుచర్ల రాష్ట్ర స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం బండ సుష్మా తల్లిదండ్రులు బండ నర్సిరెడ్డి- మాధవి దంపతులన శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ సభ్యులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నోముల మల్లేశంలు మాట్లాడుతూ.... భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అద్భుతం సృష్టించిందని విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై విజయవంతంగా అడుపెట్టిందని ఇంతటి చారిత్రాత్మకమైన విజయంలో పాలుపంచుకున్న సుష్మ తల్లిదండ్రులు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శేఖర్, మాశెట్టి మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, గెల్లి శ్రీనివాస్, రాము, డా. బొల్లిగొర్ల ఉపేందర్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వరప్రసాద్, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

ఆళ్లపల్లి, ఆగస్టు 24, (మనం న్యూస్) : ఈవీఎంల ద్వారా ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలో అని ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో మండలంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాంజి గూడెం గ్రామపంచాయతీలో గ్రామస్తులకు ఓటు ఎలా వేయాలో తమ సంబంధిత అభ్యర్థికి ఓటు పడినదా లేదా అని ఎలా తెలుసుకోవాలో అనే విషయంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక అసెంబ్లీ నియోజకవర్గం అవగాహన ప్రచార రథం భాగంగా మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో ఉన్న ఓటర్లకు 22 నుంచి 4 తారీఖు వరకు ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలి వేసిన ఓటు సంబంధిత అభ్యర్థికి పడినదే లేదాఅనే విషయాలపై ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీల వారిగా నిర్వహించ బడుతుందని ప్రభుత్వ సెలవులు, ఆదివారలలో నిర్వహించబ డవని 18 సం నుంచి25 సంవత్సరాల వయసు వారు ఫారం 6లో కొత్తగా ఓటు నమోదు చేసుకోగలరు ఫారం 8లో ఏమైనా అడ్రస్ మారితే అవి సంబంధిత బిఎల్ఓ కు అందజేయగలరని తెలిపారు.




# బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



తిరుమలగిరి/జాజిరెడ్డిగూడెం. ఆగస్టు 24. (మనం న్యూస్): తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం పార్టీ చేస్తున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై జాజిరెడ్డిగూడెం మండల జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మత్స్యకార్మిక సొసైటి చైర్మన్ మామిడి రవిముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మానబోతుల నరేష్, నాయకులు నోముల వీరనర్సయ్య, కడెం వెంకటయ్య, కడెం శ్రీను, వాకిటి శ్రీను, బైరు నరేష్, ఈదుల అర్వపల్లి, బింగి సాయి, మామిడి లింగయ్య, పెరబోయిన వినయ్ వారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని మరింత రెట్టింపు చేసిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్

పెన్‌పహాడ్, ఆగస్టు 24 (మనం న్యూస్): సమాజంలో వికలాంగుల గౌరవని మరింత రెట్టింపు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌ని జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో దివ్యాంగులకు రూ. 4016 పెన్షన్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వికలాంగులకు ఇస్తున్న రూ. 3016పెన్షన్ సరిపోవడం లేదని బావించి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 4016 ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ప్రధాని సొంత రాష్ట్రంలో కూడా కేవలం 950 మాత్రమే ఇస్తున్నారని సకల జనుల ఆరాధ్యదైవం సీఎం కేసీఆర్‌ని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మామిడి పరందములు, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, కటల్ల నాగార్జున, షేక్ మస్తాన్, నారాయణరెడ్డి, షేక్ మైబెల్లి, బ్రాంచి పోస్ట్ మాస్టర్ ఆంజనేయులు, షేక్ చాంద్, షేక్ ముజిబ్‌ఖాన్, లబ్దిదారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, కడారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి



జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 24 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంను విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాణి, కబడ్డి అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-3 విజయవంతం పట్ల విద్యార్థుల హర్షం



జాజిరెడ్డి గూడెం, ఆగస్టు 24(మనం న్యూస్): చంద్రయాన్-3 విజయవంతం అయిన సందర్భంగా నాగారం కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు సంబరాలలో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలకు వినూత్న రీతిలో ఇస్రో అనే ఆంగ్ల అక్షరాలతో కూర్చొని అభినందలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌వో శిరీన్, మొహమ్మద్, సీఆర్‌టీలు పుష్పలత, సునిత, శ్రీలత, రామకళ, అనూష, మహేశ్వరిలు పాల్గొన్నారు.

# సింహగర్జన యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా లింగాల సదానందరెడ్డి



మిరుదొడ్డి, ఆగస్టు 24, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రంలో సింహగర్జన యూత్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షునిగా లింగాల సదానందరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఆంజనేయులు, కోశాధికారిగా కవిరాజ్, ఉపాధ్యక్షులుగా అంజి, హరీష్, నరేష్, ధృవనేష్‌లను కార్యవర్గ సభ్యులుగా అజయ్, సుధాకర్, పర్శరాములు, అనిల్, గోపి, శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సింహగర్జన యూత్ అధ్యక్షులు లింగాల సదానందరెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సారి జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఎంపి ప్రభాకర్‌రెడ్డిని సన్మానించిన మండల ప్రజాప్రతినిధులు



మిరుదొడ్డి, ఆగస్టు 24, మనం న్యూస్: దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డి పేరు ప్రకటించినందుకు గురువారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి మిరుదొడ్డి మండల ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి ఎంపి ప్రభాకర్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో లక్ష మెజార్టీ పై చిలుకుతో దుబ్బాక ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుందామని ధీమా వ్యక్తం చేశారు.

# రాబోయే ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం



పెన్‌పహాడ్ ఆగస్టు 24 మనం న్యూస్: రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ పుదుచ్చేరి ఎమ్మెల్యే ఆశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సత్యగార్డెన్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రవాస్ యోజన పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కలను సాధ్యం చేసేది బిజేపినేని తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సంకినేని వరుణ్, కర్నాటికిషన్, వీరేంద్ర, వెంకటేశ్వర్లు, సంజీవ, రాములు, తదితరులు పాల్గోన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




మేళ్ళచెరువు, ఆగస్టు 24, మనం న్యూస్: మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపీ కొట్టే పద్మసైదేశ్వర్‌రావు అధ్యక్షతన జనరల్ బాడీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కొట్టే పద్మసైదేశ్వర్‌రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రజలకి అందుబాటులో ఉండి శాఖపరమైన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ, వైద్య, ఆరోగ్యం, విద్యాశాఖ, పంచాయితీరాజ్, శిశు సంక్షేమ, విద్యుత్‌శాఖ, మిషన్ భగీరథ, వివిధ శాఖలపై ఆయా గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను మండల అధికారులు చదివి వినిపించడం జరిగింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఆయాల శాఖల మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గోన్నారు.



కాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేం దర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు పారుపల్లి దయాకర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు మంచి నీల సుదర్శన్ ముదిరాజ్ మరియు తాటికొండ రాఘవేంద్ర గుప్త.

**- ఎల్బీనగర్, ఆగస్టు 24(మనం న్యూస్)**

# భారతావని గర్వించదగ్గ విజయం



చర్ల, ఆగస్ట్ 24 (మనం న్యూస్) : చంద్రయాన్ 3 విజయవంతం కావడం భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిందని ఇది భారతీయులందరూ గర్వించదగిన ఘట్టమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. చంద్రయాన్ 3 అద్భుతమైన సక్సెస్ సాధిం చడంపై ఆయన స్పందిస్తూ దేశం కోసం శాస్త్రవేత్తలు స్ఫూర్తిదా యక కార్యం సాధించారని కొనియాడారు రాబోయే రోజుల్లో మరిన్ని శాస్త్రీయ మిషన్లకు ఇది మార్గం సుగమం చేస్తుందని పే ర్కొన్నారు. ఈ ప్రయోజనం విజయవంతం చేసేందుకు అహర్ని శలు శ్రమించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అధికారులకు ఈ సందర్భం గా ఆయన అభినందనలు తెలిపారు.

# గోదావరి వరద బాధితుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

- బిఎస్పీ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ తడికల శివకుమార్



చర్ల, ఆగస్ట్ 24 (మనం న్యూస్) : చర్ల మండలంలోని వరదముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలు చర్ల మండల పరిధిలోని విజయకాలనీ,లక్ష్మికాలనీ పరిదిలో రెవిన్యూ భూభాగం కేటాయించాలని చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. ఏళ్ల తరబడి ముంపుకు గురవుతున్నా శాశ్వత నివాసాలకు భూమిని కేటాయింపు చేయకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వాన్ని అసమర్ధ చేతగాని ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. 1/70 యాక్టుకు ముందే ఎస్సీ కాలనీలకు కేటాయించిన117 సర్వే నంబర్ భూమిని ఇతరులకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఈ ఉద్యమం ఉదృతం అవకముందే ప్రభుత్వం వరద బాదితులకు న్యాయం చేస్తూ ఎత్తైన ప్రదేశంలోని ప్రభుత్వ భూమిని కేటాయించి జిఓ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు కూర పాటి వీర్రాజు, కొప్పుల నారాయణ, తడికల రవికిశోర్ తదిత రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల



అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 24 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా వేముల ప్రతాప్ బాధ్యతలు వహించారు కొత్తగూడెం పట్టణంలో ఉన్న కాంగ్రెస్ డిసిసి కార్యాల యంలో గౌరవనీ యులు కాంగ్రెస్ సీనియర్ నేత సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అయిన అంగోతు నమోదు నాయక్ చేతులు మీదుగా అధికారిక పత్రాన్ని అందుకున్నారు మరియు అశ్వరా వుపేట మండల సేవాదళ్ అధ్యక్షునిగా ఎండి రహమద్‌కు బాధ్యతలు అప్పగించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీకి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన ఒక్కరిని పార్టీ గుర్తుంచుకొని పార్టీ పదవులు ఇవ్వడం జరిగిం దని కాంగ్రెస్ పార్టీలో పనిచేసినటువంటి ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుపెట్టుకుని వారికి అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా రానున్న రోజుల్లో పక్క రాష్ట్రమైన కర్ణాటక మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన భావాన్ని వ్యక్తంచేశారు, అనంతరం ఈ బాధ్యతలు అందుకున్న వేముల ప్రతాప్ ఎండి రహమద్‌లు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎస్సీ కమిటీ హాల్ ఆర్చి పనులకు శంకుస్థాపన



హుజూర్‌నగర్,ఆగస్టు 24, మనం న్యూస్: మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గురువారం ఎస్సీ కమిటీ హాల్ ఆర్చికి, నల్లపైపులైన్ పనులకు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వార్డుకౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్‌కు మార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజా, పట్టణ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వీరబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సైదులు, సీనియర్ నాయకులు కస్తాల ముత్తయ్య, పెద్దమాదిగ సైదులు, శీను, శౌరిబాబు, వెంకన్న, నాగార్జున, కృష్ణమూర్తి, మహిళనాయకురాలు పాల్గొన్నారు.

# పలుచబడుతున్న... పట్టు కోసం తహతహా...?

- వామపక్షాల ప్రయాణం ఈ ఎన్నికల్లో ఎటు
- కమ్యూనిస్టులను..... కలుపుకునేందుకు, కాంగ్రెస్ సిద్ధమా...?
- కలిసోచ్చే పార్టీలతో కలుస్తాం అనటంలో మతలబ్ ఏంటి
- భవిష్యత్‌పై... ఎర్ర జెండాల తర్జన..... భర్జన
- బిఆర్‌ఎస్‌తో పొత్తు పోసగక పోవడానికి కారణమేంటి..
- అయితే ఆ ఒడ్డు... లేదా ఈ ఒడ్డా
- అంటు ఎద్దేవా చేస్తున్న రాజకీయ పక్షాలు

సూర్యాపేట, ఆగస్టు 24, మనం ప్రతినిధి: తెలంగాణలో వామపక్ష పా ర్టీల ప్రయాణం ఈ ఎన్నికల్లో... ఎటు అనే విషయమై సర్వత్ర చర్చ సా గుతుంది....... ఒకప్పుడు కమ్యూనిస్టులు ఉమ్మడి నల్లగొండ, ఖ మ్మం జిల్లాలలో తమ హవాను కొనసాగించుకున్న సందర్భాలు లేకపో లేదు.... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ఉభయ కమ్యూనిస్టులు తమ ఉ నికి ని కొల్పోవడం మొదలై ఆయా జిల్లాలలో అంతో ఇంతో ఉనికి కొ నసాగుతూ నే ఉంది....... అయితే నాడు భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం.... తెలంగాణ సాయుధపోరాటాన్ని చేసిన ఎ ర్ర జెండా..... భారత దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరిం చుకుం ది....... అ లాంటి బీద బడుగుబలహీన వర్గాల పార్టీగా పేరుగాంచిన ఉ భయ కమ్యూనిస్టులు నేడు తన ఉనికినే ప్రశ్నార్ధకంగా మార్చుకుని కొటు ట్టమిట్టా డుతున్నాయి...... దీనికి కర్ణుడి చావుకు వెయ్యి కారణాలన్నటు ట్టగా..... విమర్శలు వినిపిస్తున్నాయి..... ఉమ్మడి నల్లగొండ జిల్లా విషయా నికి వస్తే మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో అధికార బిఆర్‌ఎస్ పార్టీ విసిరిన ఆకర్ష్ గాలానికి పడిపోవడం తెలిసిందే....... ఈ ఉప ఎన్నికల్లో వామ పక్షాలు మద్దతు ఇచ్చిన అభ్యర్థి విజయం సాధించడంతో కమ్యూ నిస్టులలో కొత్త ఆశాలు చిగురించాయి...... అంతేకాకుండా ఈ ఉప ఎ న్నికల విజ యోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్‌ఎస్ అధినేత క ల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇకముందు జరగున్న ఎన్నికల్లో కూడా వామ పక్షాలతో కలిసి ముందుకు కొనసాగుతామనే ప్రకటించడం కమ్యూనిసు లలో నూతన ఉత్సహం..... కొత్త ఆశలకు తెరలేపింది..... అయితే సా ర్వత్రిక ఎ న్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో బిఆర్‌ఎస్‌తో పొత్తు విషయం...... పటాపంచలు కావడంతో ఉభయ కమ్యూనిస్టులు తిరిగి త మ గమనం ఏమిట నే సందిగ్ధంలో పడి కొట్టుమిట్టాడుతున్నాయి...... అ దికార పార్టీతో పొత్తు వికటించిన నేపథ్యంలో తమతో కలిసి వచ్చే పార్టీల తో కలిసి జరుగనున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్ని కల్లో కమ్యూనిస్టులు బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేస్తు ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు సమా చారం....... ఇదంతా ఒకేత్తైతే ఉభయ కమ్యూనిస్టులకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడానికి కింది స్థాయిలో కార్యకర్తలు, నాయకులను సంప్రదించకుండానే క్షేత్రస్థాయిలో నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి...... దీనికి నిదర్శనమే సాగర్, ము నుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి మద్దతు ఇవ్వడం అప్పట్లో పార్టీలో నాయకులు కొంతమంది బహి రంగంగానే అధిష్టానం నిర్ణయాన్ని వ్య తిరేకించిన విషయం విధితమే.... అంతేకాకుండా గత సంవత్సరకాలం నుండి అధికార బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో అడపదడపగానే పోరాటాలు చేశారనే అప వాదు ఆ పార్టీలకు ప్రజల నుండి లేకపోలేదు...... దీనికి ప్రధాన కారణం భవిష్యత్‌లో బిఆర్‌ఎస్‌తో దోస్తీ కోసమని విమర్శలు గుప్పుమన్నాయి. అలాంటిది నేడు బిఆర్‌ఎస్ పొత్తు లేకపోవడంతో ప్రజల్లో కొంత అపవా దును మూట కట్టుకునే పరిస్థితి ఆ పార్టీలకు ఏర్పడింది..... ఒకప్పుడు కమ్యూనిస్టుల మద్దతు పోరాటాలతో ప్రభుత్వాలనే మార్చిన చరిత్ర ఆ పార్టీలకు ఉంది...... కానీ నేడు ఆ నాటి పరిస్థితులకు ఇనాటి పరిస్థితుల కు చాలా వ్యత్యాసం పార్టీలలో కనిపిస్తుంది...... భవిష్యత్‌పై ఉమ్మడి న ల్లగొండ జిల్లాలో ఎర్రజెండా పార్టీలలో తర్జన భర్జన మొదలైంది...... ఇ దిలా ఉండగా ఇప్పటికే ప్రజల్లో అయితే ఆ ఒడ్డు.... లేకుంటే ఈ ఒడ్డా అన్న చందంగా కమ్యూనిస్టుల వ్యవహారం మారిందని ఇతర పార్టీల నుండి వినిపిస్తున్నాయి..... ఇదిలా ఉండగా జరుగనున్న ఎన్నికల్లో ఉభ య కమ్యూనిస్టులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో త మ పరిస్థితిని మెరుగు పరుచుకుంటారో, మరింతగా మంట కలుపుకుంటారో వేచి చూడా ల్సిం దే మరి

## గుంతలమయంగా మారిన గొడకోండ్ల రహదారి

- పట్టించుకోని అధికారులు




చింతపల్లి, ఆగస్టు 24, (మనం న్యూస్): చింతపల్లి మండలం సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి నుంచి గోడకొండ్ల గ్రామా నికి వెళ్లె రహదారి గుంతల మయంగా మారింది. ఈ రహదారి గుండా నిత్యం వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా రు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పూర్తిగా గుంతల మ యంగా మారింది. వాహన చోదకులు రాత్రి వేళల్లో వెళ్తున్నప్పుడు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విషయంపై అధికారు లు పట్టించుకోకపోవడం వల్ల వాహన చోదకులకు శాపంగా మా రింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేప ట్టాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవా లి: అల్వాల మనోహర్ గౌడ్, రహదారి పూర్తిగా గుంతల మయం గా తయారయ్యింది. సంబంధిత శాఖ అధికారులు గ్రామంలో ప ర్యటించి రోడ్డు తాత్కాలిక నిర్మాణ పనులు చేపట్టాలి.

## ఈదుల పర్రె తండాలో ఘనంగా సీత్లా పండుగ



తిరుమలగిరి, ఆగస్టు 24, మనం న్యూస్ః పట్టణంలోని ఈదు లపర్రె తండాలో సీత్లా పండుగను గురువారం ఆ గ్రామ గిరిజన మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రధాయ దుస్తుల వేషధారణలో డప్పుచప్పుళ్లకు తగినట్లుగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేధిక జిల్లా అధ్యక్షుడు భూక్యా పరదేశి నాయక్, గిరిజన నాయకులు భూక్యా కూమార్‌నాయక్, నరేష్‌నాయక్, రాజు, వినోద్, జయ్ నాయక్, శ్ర వణ్‌నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## బిసిలకు 23 సీటు కేటాయించడం అప్రజాస్వామికం

తిరుమలగిరి, ఆగస్టు 24, మనం న్యూస్: రాష్ట్రంలో 60 శా తం జనాభ ఉన్న బడుగు బలహీన వర్గాలకు 23 సీట్లను బిఆర్ ఎస్ పార్టీ కేటాయించడానికి నిరసనగా గురువారం మహత్మ గాం ధీ జ్యోతిభాపూలే విగ్రహంముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ... బిఆర్‌ఎస్ కేటాయించిన సీట్లను పునర్‌పరిశీలించి, సర్వే చేయిం చుకుని బిసిలలోని కులాలకు టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్, బిజేపిలు సైతం బిసిల జనాభ దేమాష ప్రకారం సీట్లను కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగట్టు మల్లయ్య, మహేష్‌గౌడ్, చంటి, చారి, శ్యా మ్‌యాదవ్, బ్రహ్మం, గణేష్, ఉపేందర్, శ్రీనివాస్, యాదగిరి, సో మన్న, మహేష్, రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## నా జీవితం ప్రజా సేవకి అంకితం

- డా.అంజి యాదవ్
- అవినీతి రహిత కోదాడ నా లక్ష్యం డా.అంజి యాదవ్
- పోటెత్తిన జన సంద్రోహం




కోదాడ, ఆగస్టు 24, మనం న్యూస్: నా జీవితం ప్రజాసేవకే అంకి తం అవినీ తి రహిత కోదాడే లక్ష్యంగా కోదాడ ని యోజకవర్గం మొత్తం పర్యటిస్తున్నానని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. గురు వారం మన ఊరు కు మన గడపకు మ న అంజన్న అనే కార్యక్రమంలో భాగం గా కోదాడ పట్టణ ప్రధాన రహదారిలో భారీ జనసంద్రోహం నడుమ కార్యక్ర మాన్ని నిర్వహించిన డాక్టర్ అంజి యా దవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కోదాడ నియోజకవర్గంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలు చూస్తున్నారు అని అన్నారు.ఇంకా గ్రామాలలో ప్రభుత్వ పథకా లు అందక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ పిల్లల్ని స్కూలుకు కూ డా పంపించలేని జీవితాలు నియోజకవర్గంలో కోకొల్లలుగా ఉన్నాయని అన్నారు. అధికార పార్టీ అసమ్మతి నాయకులు,ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నికలు వస్తున్నా యంటే సీటు మీద ఉన్న ప్రేమ ప్రజల సమస్య మీద కనిపించడం లేదని వారు ఎక్కడైనా కోదాడ నియోజకవర్గ సమస్యలపై గలమెత్తిన చరిత్ర గాని దాఖలాలు గాని లేవని అన్నారు.ప్రజలు గమని స్తున్నారు ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు ఎలాంటి వాళ్ళు అధికా రంలోకి వస్తే నియోజకవర్గం బాగుపడుతదో వారికి బాగా తెలుసని అ న్నారు. నియోజకవర్గంలో కొత్త తరాన్ని యువతను కోరుకుంటున్నారు అన్నారు. రాబోయే రోజులలో జరిగే ఎన్నికలలో నేను నియోజకవర్గ నుం చి పోటీ చేస్తాను ప్రతి ఒక్కరూ నన్ను ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో రాజశేఖర్ నాయుడు దేశనేని,తోట కమలాకర్, వినయ్, శ్రీకాం త్, కతి మాల వెంకన్న,బండి గోపి,అల్లే బోయిన పవన్,గుంజ నవీన్, మొండి తోక బాబు,జానకి రాములు, బాలు, గణేష్, బాలాజీ, సైదులు, కిషన్, శ్రీవాణి, వీరలక్ష్మి, సునీత, రమణ, గౌతమి పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ల పెంపు పంపిణీ

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మునుగోడు, ఆగస్టు 24, (మనం న్యూస్) : మునుగోడు నియోజక వర్గానికి 4వ సారి బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిగారిని ప్రకటించిన సందర్భంగా(హైదరాబాదులోని) తన నివాసం నుండి బయలుదేరి ఆందోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు అనంతరం 300 కార్లతో ర్యాలీగా బయలుదేరిన ఎ మ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బిఆర్‌ఎస్ నాయకులు ఘన స్వాగ తం పలికారు మండల కేంద్రా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మె ల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేశారు అనంతరం స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం వికలాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నాడు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తెలంగాణ బి అర్ యస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల ఆసరా పెన్షన్ 3016 రూపాయల నుంచి 4016రూ. వరకు పెంచిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశాడు వికలాంగులు వర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పెం చిన నియోజకవర్గ వికలాంగుల పెన్షన్ మొత్తం 2 కోట్ల 61లక్ష 68వేల 256 రూపాయలు మంజూరు చేశారు ప్రజల కోసం అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని ప్రజల కోసం ఎల్లవేళలా అండగ ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బా బు ఎంపిడిఓ భాస్కర్ జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి మండలాధి కారులు ఆయా మండలాల ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో పనులను వెంటనే పూర్తిచేయాలి

పెన్‌పహాడ్ ఆగస్టు 24 మనం న్యూస్: మండల పరిధిలోని నాగులపహాడ్, దోసపహాడ్ గ్రామ పంచాయితీలలోని సంపద వానల స్థలాలను గురువారం జడ్పీసీఈఓసురేష్ ఆకస్మీకంగా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పెండింగ్‌లో క్రీడా ప్రంగాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వనాల గేట్లు వద్ద పెన్సింగ్ ఏర్పాటు చేసి గుంతలు తీసి మొక్కలు నాటడం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ నరేష్, ఏఈ పాండు నాయక్, బిఆర్‌ఎస్ నాయకుడు దొంగరి యుగేంధర్, ఎపిఓ రవి, ఏక స్వామి తదితరులు పాల్గోన్నారు.



## సాయి మందిరంలో బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల పూజలు



గుండాల, ఆగస్టు 24, (మనం న్యూస్): ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి మంత్రి పదవి ద క్కాలని సాయినాథునికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ నెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ తాంద్ర శోభన్ మద్దుల బాల్రెడ్డి మ ధురమైన రామళ్ళు అన్నపర్తి యాదగిరి ఎండి అబ్బాస్ నాగరాజు సో మిరెడ్డి దశరథ భిక్షం తదితరులు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



గుండాల, ఆగస్టు 24, (మనం న్యూస్): మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన పొన్నగాని లక్ష్మీ నరసమ్మ ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి గురువారం రోజున బి జెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ సహకారంతో మృతురాలు కుటుంబానికి గ్రామ బిజెపి పార్టీ శ్రేణులు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు చొప్పరి పర మేష్ చెడ నాగన్న పురుగుల నరేష్ గడ్డం దయాకర్ వంగూరి యాద య్య పొన్నగాని యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, ఆగస్టు 24, మనం న్యూస్: శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ గత 15 సంవత్సరాలుగా విక లాంగులను, అనాధలను చేరదీసి సేవ చేయడం అభినందనీయమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువా రం వసంతపురం గ్రామ సర్పంచ్ పులిగండ్ల శ్రీనివాసరావు, జానకి దంపతులు అనాధ పిల్లలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమా న్ని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ వేడుకల పేరుతో డబ్బు వృధా చేయకుండా అ నాధలకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. మానసిక వికలాంగులను అనాధలను చేరదీసి సేవ చేస్తున్న శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు శనగల జగన్ మో హన్‌ను సంస్థ సిబ్బందిని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనాధాశ్రమానికి తనవంతు సహాయ సహకారాలుతప్పక అందిస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాదా రెడ్డి, మేకల వెంకట్రావు, పోటు రంగారావు,తీగల కరుణాకర్,రఘు,యూత్ అధ్య క్షులు ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కలిసిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు అక్రమ్ యాదవ్



చింతపల్లి, ఆగస్టు 24, (మనం న్యూస్): దేవరకొండ నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రామావత్ రవీంద్ర కుమార్ పేరును ప్రక టించడం వల్ల మదనాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు అక్రమ్ యాదవ్ గురువారం రవీంద్ర కుమార్ కలిసి శు భాకాంక్షలు తెలిపారు. మేరకు ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పా రదర్శకంగా అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రవీంద్ర కుమార్ ముందుకెళ్లడం జరుగుతుం దన్నారు. ఎన్నికలలో ప్రజలందరూ బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మూడో సారి విజయవంతంగా అధికారంలోకి తీసుకురావడానికి కృషి చే యాలన్నారు.

## వివిఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ




హుజురాబాద్ రూరల్, ఆగస్టు 24, (మనం న్యూస్): 140 కోట్ల భారతీయప్రజలు ఇస్రో శాస్త్రవేత్తల వైపు చూస్తున్న తరుణంలో చంద్రయాన్ 3 విక్రం చంద్రమండలంపై విజయవంతంగా దిగి అద్భుతాన్ని ఆవిష్కరించిన సందర్భంలో శాస్త్రవేత్తలను విజయాన్ని పొగుడుతూ వి. ఎస్. ఆర్. డిగ్రీ కళాశాలవిద్యార్థులు హుజరాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.ఎ న్. హనుమ కుమార్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో, ఆశయంతో, ఉన్నత చదువులు చదవాలని విద్యార్థులకు కోరారు. ఇ స్రో శాస్త్రవేత్తలు ప్రపంచానికి ఆదర్శం అని ఈ సందర్భంగా శాస్త్రవేత్త లను కొనియాడినారు.

## చలో పద్మశాలి శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 24, (మనం న్యూస్): తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పద్మశాలి శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అధ్యక్షులు సత్యం, ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణహరి అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ కార్యాలయంలో పద్మశాలి శంఖారావం పోస్టర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 3న ఆదివారం (సరూర్ నగర్ స్టేడియం) ఎల్బీనగర్ హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పద్మశాలి కుల బాంధవులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా కోశాధికారి అల్స భద్రయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వొడ్నాల రవీందర్, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్రీరాములు, స్వర్గం మల్లేశం,పొలు సత్యనారాయణ, గుడిమల్ల శ్రీకాంత్, మంచికట్ల కోటేశ్వర్, స్వర్గం నరసయ్య, వేముల విష్ణు, సంభని రాజేందర్, చిలక నర్సప్ప, మెతుకు వంశీకృష్ణ, మెతుకు కృష్ణ ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



శంకరపట్నం, ఆగస్టు 24, (మనం న్యూస్): మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గురువారం కేశవపట్నం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోడిశాల ఎల్లయ్య, నాయకులు బొంగొని తిరుపతి, గుర్రం శ్రీకాంత్, గుర్రం స్వామి, శ్రీనివాస్, మల్లయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ , పంజాల సంపత్, గుర్రం శ్రీనివాస్, దొమ్మేటి రవి, బొంగోని అభిలాష్, ప్రవీణ్, గొడిశాల సదానందం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 45వరోజుకు చేరుకున్న స్కూల్ స్వీపర్స్ రిలే నిరాహారదీక్షలు

- స్కూల్ స్వీపర్స్ కలెక్టర్ ఆఫీస్ స్వీపర్స్ అవతారం



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 24, (మనంన్యూస్): జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా అ గత 45 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున స్కూల్ స్వీపర్స్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోపల బయట స్వీప్పర్స్ అవతారం ఎత్తి రోడ్డుకిరవైపుల ఊడ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంద్రాల రమేష్ మాట్లాడుతూగత 40 సంవత్సరాలు నుండి పని చేస్తుంటే రూ. 5200 జీతం ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా నాయమైన డిమాండ్ల ను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో చనిపోయిన వారికి వారి కుంటుబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అర్హత బట్టి పదోన్నతి కలిపించ్చాలని,ప్రభుత్వం స్పందించి వెంటనే బేషరతుగా రెగ్యులర్ చేస్తూ 10 వ పి అర్ సి నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, రమేష్, అలీం,శంకరయ్య, పాల్గొన్నారు.

# దళిత బంధు యూనిట్లను పరిశీలించిన కలెక్టర్

- స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు



జమ్మికుంట, ఆగస్టు 24, (మనం న్యూస్): దళిత బంధు యూనిట్లను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ బి గోపి గురువారం జమ్మికుంట పట్టణానికి వచ్చిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు స్వాగతం పలికి, బొకేను అందజేసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం కలెక్టర్ దళిత బంధు లబ్దిదారులైన బూడిద సమ్మక్క, అరికెళ్ల స్రవంతి, బూడిద వంశీకృష్ణ, లు కలిసి యూనిట్ గా.ఏర్పాటుచేసిన, సంయుక్త ఎంటర్ప్రైజెస్, ఎలక్ట్రానిక్స్ షాపును సందర్శించారు. లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్న లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన దళిత బంధు పథకం ద్వారా ఆర్థికంగా పురోగతిని, సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ బి గోపి, ఎస్సీ, కార్పొరేషన్ ఈ.,డి నాగార్జున, స్పెషల్ ఆఫీసర్, సురేష్, హుజురాబాద్ రెవెన్యూ సబ్ డివిజనల్ అధికారి, రాజు జమ్మికుంట తహసిల్దార్, రజిని, ఎం,పీ.డీ.వో, కల్పన, ఆర్, ఐ, లు, తిరుపతి, సంతోష్ కుమార్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అవార్డుల ప్రధానోత్సవం

- ఆకట్టుకున్న బెస్ట్ ప్రాజెక్ట్‌ల ప్రదర్శన



కరీంనగర్, ఆగస్టు 24, (మనంన్యూస్): నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసప్రదర్శన ఇంటర్ పి. బి. ఎల్ ముగింపు వేడుకలను పారమిత విద్యాసంస్థల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు , జెఎన్‌టియుహెచ్ వైస్-ప్రిన్సిపల్ (ప్రొఫెసర్) డా: టి. వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతలను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతిసంవత్సరం ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసనను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా 2022-23 విద్యాసంవత్సరానికి అన్ని పారమిత పాఠశాలలలో గత ఫిబ్రవరి మాసంలో 3వేల మంది విద్యార్థులతో 400 గ్రూపులుగా తమ తమ పరిశోదనలు ప్రదర్శించగా అందులో 40 గ్రూపులు మంచి ప్రదర్శనను చూపించాయి. తరువాత ఏప్రిల్ మాసంలో నిర్వహించిన చివరి పోటీలో 40 గ్రూపులు పాల్గొనగా 60 మంది విద్యార్థులతో కూడిన 12 గ్రూపులు 2022-23 సంవత్సరానికి పి. బి. ల్ అవార్డు విజేతలుగా గుర్తించారు. అవార్డులు పొందిన బెస్ట్ ప్రాజెక్ట్ లు విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డా: టి. వేణుగోపాల్ , పారమిత విద్యాసంస్థల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు విజేతలకు అవార్డులు ,సర్టిఫికెట్ లు ఇచ్చి విద్యార్థులను సత్కరించారు. ఇట్టి కార్యక్ర మంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వి.యు.ఎం. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శర్మిష్ట, రితేష్ మహత, శ్రీకర్, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, ఎస్. ఓ. డి తిరుపతి రావు, పి. బి. ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పి. బి. ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గారూ.. గ్రానైట్ అక్రమాల సంగతేంటి..?

- గతంలో అక్రమ గ్రానైట్ వ్యాపారంపై నిప్పులు చెరిగి.. ఇప్పుడు మౌనమెందుకు..?
- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి




కరీంనగర్, ఆగస్టు 24, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లాలో అక్రమ గ్రానైట్ మాఫియా కొనసాగుతోందని, వారి నిర్వాకం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ప్రభుత్వానికి కోట్ల రూపాయల గండి పడుతోందని గతంలో నిప్పులు చెరిగిన ఎంపి బండి సంజయ్‌కుమార్ ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ప్రశ్నించారు. అక్రమ గ్రానైట్ వ్యాపారస్తుల ఆటకట్టించే వరకు విశ్రమించేది లేదని ప్రకటనలిచ్చిన ఆయన ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జోజిరెడ్డి మాట్లాడుతూ అక్రమ గ్రానైట్ వ్యాపారం పట్ల గతంలో బండి సంజయ్ వ్యవహరించిన తీరుకు తాము సంతోషించామని, కానీ రానురాను అతను వాటి ఊసు కూడా ఎత్తడం లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎంపీనే రంగంలోకి దిగాడంటే గ్రానైట్ మాఫియా పనైపోయిందని ఊహించామని, కానీ ఇదంతా ఆరంభ శూరత్వమేనని అంతిమం వరకు కొనసాగలేదని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఇడి, సిబిఐలు దర్యాప్తు చేసినప్పటికీ అది తేలిపోయిందని భావించాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో బిజెపి నాయకులు పేరాల శేఖర్, భేతి మహేందర్ రెడ్డిలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు సాగుతోందన్న ప్రచారం జరుగుతోందని, బండి సంజయ్ ఫిర్యాదులు దర్యాప్తు సంస్థలకు పంపనే లేదని జోజిరెడ్డి పేర్కొన్నారు. ఆయన కేవలం కేంద్ర మంత్రులకు మాత్రం ఫిర్యాదు చేశారని, చట్టబద్ధమైన దర్యాప్తు సంస్థల దృష్టికి గ్రానైట్ వ్యవహారాల గురించి తీసుకుపోలేదన్నారు. వైసీపీ నేత సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ప్రధాన మంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారని, అయితే అధికారం, పలుకుబడి లేని వారు ఇచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత లేకుండా పోతే ఎంపీ హోదాలో ఇచ్చిన ఫిర్యాదులపై కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బండి సంజయ్ ఇడి, సిబిఐలకు ఫిర్యాదు చేసినట్లయితే దానికి సంబంధించిన కాపీలను తక్షణమే బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఇసుక మాఫియా విషయంలో అక్కడి దళిత బిడ్డలను ఎంతటి టార్చర్ పెట్టారో దేశానికంతా తెలుసని, అప్పుడు బండి సంజయ్ సీరియస్ గా తీసుకోవడంతో బీజేపీ నేత డాక్టర్ లక్ష్మణ్ కూడా జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. ఈ విషయంపై కమిషన్ సభ్యులు రాములు కూడా నేరెళ్ల గ్రామానికి వచ్చి విచారణ జరిపారని, ఇదంతా బాగానే ఉన్న ఆ తరువాత ఈ కమిషన్ ఇచ్చిన నివేదిక ఏమైంది..? ఈ నివేదిక ఆధారంగా చర్యలు ఎవరిపై తీసుకున్నారు..? బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరుపున ఇచ్చిన భరోసా ఏమిటన్నది ప్రజలకు తెలిసిన విషయమే అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై ఎంపీగా గెల్చిన సంజయ్ ఓ సారి ఎస్టీ కమిషన్ సభ్యునికి పిటిషన్ ఇచ్చి నివేదిక కోసం ప్రయత్నించినట్టు డ్రామాలు ఆడాడు తప్ప, కమిషన్ రిపోర్టు మాత్రం బయటకు రాలేదని ఆరోపించారు. ఇంతవరకూ ఈ అంశం గురించి మళ్లీ సంజయ్ ఎందుకు పట్టించుకోలేదని, బాధితులకు న్యాయం చేసేలా, బాధ్యులపై చర్యలు తీసుకునే విధంగా పోరాటం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి గంగుల కమలాకర్ కుటుంబానికి గ్రానైట్ వ్యాపారంతో సంబంధాలు ఉన్న నేపథ్యంలోనే సంజయ్ మౌనంగా ఉంటున్నారని జోజిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఎఐఎఫ్‌బి చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, టియుసిసి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కూరవెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు జనాభా దామాషాన సీట్లు కేటాయించాలి

- కొండిల్ల శ్రీనివాస్
- సీట్ల కేటాయింపుపై బీసీల నిరసన సెగ
- అంబేద్కర్ విగ్రహానికి వినతి



మందమర్రి, ఆగస్టు 24, (మనం న్యూస్): బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషాన 60% సీట్లు కేటాయించాలని బిసిలకు జరుగుతున్న రాజకీయ అన్యాయాన్ని అరికట్టాలని బిసి లపై అధికార బిఆర్ఎస్ పార్టీ అనుసరించిన వివక్షతకు నిరసనగా జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఆదేశాలతో గురువారం బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి పాఠశాల మైదానం ముందుగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి, నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘం పట్టణ అద్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితను ఇటీవల అధికార బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిందని,అందులో రాష్ట్రంలో 60 శాతం పైగా ఉన్న బిసి లను విస్మరించి, వారికి కనీసం 20 శాతం సీట్లు కూడా కేటాయించకుండా, ఐదు శాతం ఉన్న అగ్ర కులస్తులకు 60 శాతం పైగా ఎమ్మెల్యే సీట్లు కేటాయించి, బిసి లకు బిఆర్ఎస్ పార్టీ అన్యాయం చేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు డిసెంబర్ లో జరగబోయే ఎన్నికల్లో బిసి లకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు టికెట్ ఇచ్చిన పార్టీకే పట్టం కడతామని బీసీలను విస్మరించిన పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రవి రాజా, ఉపాధ్యక్షుడు జాడ క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు ఎండి సలామొద్దీన్, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, సముద్రాల శ్రీనివాస్, బల్ల శంకర్, దేవరపల్లి ప్రభాకర్, పంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి వరలక్ష్మి వ్రతం వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

కరీంనగర్, ఆగస్టు 24, (మనంన్యూస్): పట్టణంలోని చైతన్యపురిలో శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరిన మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో నేడు (25వ తేది) శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతం, సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేశారు.శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతం, సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలకు ఓ ప్రత్యేక విశిష్టత ఉంది. విజయాలను, లక్ష్మి కటాక్షాన్ని, జ్ఞానాన్ని అందించే శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్ల సన్నిధిలో వరలక్ష్మి వ్రతాన్ని, కుంకుమ పూజలను ఆచరించి శుభ ఫలితాలను పొందిన మహిళా భక్తులు ఎందరో ఉండడంతో, దేవాలయంలో ఇట్టి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనడానికి సుహాసినిలు అశేష సంఖ్యలో తరలివస్తున్నారు. ముఖ్యంగా నేటి శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 4:30 గం.లకు అమ్మవార్లకు అభిషేక పూజలు, విశిష్ట అలంకరణ, ఒడి బియ్యం సమర్పణ, సాయంత్రం 6 గం.లకు వరలక్ష్మి వ్రతం, సామూహిక కుంకుమ పూజలను నిర్వహించనున్నారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో శ్రావణ మాస సందర్భంగా మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో చేపడుతున్న వివిధ పూజా కార్యక్రమాలు, పండుగల్లో సమస్త భక్తులందరూ పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## నేరస్తులకు సమాజంలో స్థానం లేదు



కొత్తపల్లి, ఆగస్టు 21, (మనం న్యూస్): నేరస్తులకు సమాజంలో స్థానం లేదని, ప్రస్తుతం రౌడీ షీటర్లుగా రికార్డులో నమోదైన వారు తమ ప్రవర్తనను మార్చుకుని నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని కొత్తపల్లి ఎస్సై దేశ్ చంద్రశేఖర్ సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీ షీటర్లు, పాత నేరస్తులు ప్రవర్తన మార్చుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులతో కలిసి స్వేచ్ఛగా జీవించే విధంగా మెలగాలని తెలిపారు. సత్ప్రవర్తనతో నడుచుకోకుండా, నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు నగర బహిష్కరణ చేయనున్నట్లు హెచ్చరించారు.

## సరస్వతి శిశు మందిర్‌కు కంప్యూటర్ అందజేత




కరీంనగర్, ఆగస్టు 24, (మనం న్యూస్): మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించడానికి స్వదేశీ సేంద్రియ వ్యవసాయ శిక్షణ మరియు అభివృద్ధి దిగజం గ్రామ భారతి సంస్థ కరీంనగర్ తెలంగాణ ఆధ్వర్యంలో 40 వేల విలువ కల్గిన లెనోవో థింక్ పాడ్ కంప్యూటర్ ను స్థానిక హౌజింగ్ బోర్డు కాలనీలో సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు బహుకరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి రాజా రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు సముద్రాల జనార్ధన్ రావు, జిల్లా అధ్యక్షులు ఆలయన్స్ గవర్నర్ గాలిపల్లి నాగేశ్వర్, గ్రామ వికాస్ భాధ్యులు జిన్నా సత్యనారాయణ రెడ్డి,సరస్వతి శిశు మందిర్ కార్యదర్శి కొల అన్నా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల రాజమౌళి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం



జమ్మికుంట, ఆగస్టు 24, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చెయ్యాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావుకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఔట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితిని ఆలోచించి తమని పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ జేఏసీ నాయకులతో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది రాజేందర్, ఎ సారయ్య, రాజు, సంపత్, సదశివారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పాషా, నందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా కంపెల్లి ఎల్లయ్య నియామకం

కరీంనగర్, ఆగస్టు 24, (మనంన్యూస్) పట్టణంలోని హుస్సేన్ పుర కు చెందిన కాంగ్రెస్ నాయకులు కంపల్లి ఎల్లయ్య ను కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు.ఈ మేరకు నియామక పత్రాన్ని కవ్వంపల్లి సత్యనారాయణ తన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా కంపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ తన నియామకానికి ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కంపెల్లి ఎల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# గార్ల ప్రభుత్వ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

- 108 వాహనం వచ్చేందుకు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి
- గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలి





గార్ల, ఆగస్టు 24, (మనం న్యూస్): గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ శశాంక గురువారం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో వసతులను పరిశీలిస్తూ.పోస్ట్ మార్టం గదిని, డైట్ షెడ్ , 108 వాహనం వచ్చేందుకు సి.సి.రోడ్ పనులు చేపట్టాలన్నారు. హాస్పిటల్ పనితీరు మెరుగు పరచేందుకు యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని ఓ.పి. పెంచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బయో మెడికల్ వృధాను గ్రామ పంచాయతీ చెత్తలో కలపరాదనిడాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. హాస్పిటల్ ముందు భాగంలో వాహన రాకపోకలకు మార్పులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అడ్మిట్ అయినరోగులను పలకరించి వైద్య సదుపాయాలను వైద్యం అందే తీరును ఆడిగితెలుసుకున్నారు. రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బంది భోజన సదుపాయాలు కల్పిస్తున్నారాలేదా ఆడిగితెలుసుకున్నారు. ఆంతకు ముందు సీతంపేట నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మొక్కలను వినియోగించని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నిర్వహణ చేస్తున్న వ్యక్తికి వేతన చేయకపోవడం పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. గార్ల మండలం పోచారంలో డి ఆర్ డి ఓ సన్యాసయ్యతో కలిసి బృహత్ పల్లె ప్రకృతి వనంను కలెక్టర్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, జిల్లా జనరల్ హాస్పిటల్ పర్యవేక్షకులు వెంకట రాములు, గార్ల డాక్టర్ రమేష్, టి.ఎస్.ఎం.ఐ.డి.సి. డీఈ శ్రీనివాస్ తహసీల్దార్ స్వాతి బిందు ఎంపీడీఓ రవీందర్ గార్ల సర్పంచ్ బన్సీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు దుప్పట్ల పంపిణీ




గార్ల, ఆగస్టు 24, (మనం న్యూస్): జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని బాలభవన్ అనాధ పిల్లలకు గురువారంనాడు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గండి సీతారాం ఆయన సతీమణి గీతలు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తన స్వార్థం ఆలోచించుకుంటు మనుషులు మనుషులనే మోసాలు చేస్తున్న రోజుల్లో పరులకు సహాయం చేయాలన్న గొప్ప లక్ష్యంతో జస్ట్ ఫర్ లీవింగ్ అనే సంస్థను ఏర్పాటు చేసుకుని 8సంవత్సరాలుగా పేదలకు అనాధాలకు వృద్దులకు సేవలు చేస్తున్న ఆ సంస్థ వ్యవస్థాపకులు సీతారాం గీతాలను ఆయన అభినందించారు. సంస్థ ఉదేశాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదిగి వారు తనవంతు సేవాలందించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రజసేవాకు అంకితమైన గండి సీతారాం దంపతులు ఆదర్శనీయులని వారి స్వచ్ఛమైన మనస్సుతో 100వసంతాలు నింపుకోవాలని, వారి సేవలు నూరేళ్ల అందగించాలని కోరారు. సాక్షి టీవీ సీనియర్ జర్నలిస్ట్‌గా సేవలందిస్తూనే ఓ స్వచ్ఛంద సేవలందించే గొప్ప గుణాన్ని మండల విలేకరులు టియుడబ్ల్యూజె ఐజేయు నాయకులు కొనియాడారు.అనంతరం ముఖ్య అతిథులకు, పాఠశాల యాజమాన్యానికి సీతారాం దంపతులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బుడాన్, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ తోడేటి రాము, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి శ్రీనివాస్, శేరిపురం మాజీ సర్పంచ్ జిగట వెంకన్న, ఖమ్మం సీనియర్ జర్నలిస్ట్ మణికుమార్, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది పక్కి దిలీప్, కిరణ్ కుమార్, శేఖర్, శ్రావణి, కవిత తదితరులు.

## వికలాంగుల పాలిట దేవుడు కేసీఆర్

- పెన్షన్ పెంచినందుకు పాలాభిషేకం



పెద్దవంగర, ఆగస్టు 24, (మనం న్యూస్): వికలాంగుల పాలిట దేవుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ మండల నాయకులు జలగం శేఖర్ అన్నారు. గురువారం రోజున మండలంలోని చిన్నవంగర గ్రామంలో వికలాంగుల ఫోరం అధ్యక్షులు జలగం ప్రభాకర్ ఆధ్వర్యంలో వికలాంగులకు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జలగం వెంకటయ్య, యూత్ అధ్యక్షులు బొమ్మెర నగేష్, ఎస్ఎంసి చైర్మన్ యాకయ్య, సతీష్, సోమయ్య, ఐలయ్య తదితరులు ఉన్నారు.

# వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి



కురవి, ఆగస్టు 24, (మనం న్యూస్) : వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, జిల్లా కార్యదర్శి ఎస్డి కాజా ఈరోజు కురవిలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 5.14 మందికి మాత్రమే పింఛన్లు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12% వికలాంగులు ఉన్నారని తెలిపారు. వికలాంగుల జనాభా కనుగుణంగా పథకాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ ఎక్కడ కూడా అమలు చేయడం లేదని తెలిపారు. తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రతి వికలాంగునికి ఉచిత విద్యుత్తు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించి వికలాంగుల రోస్టర్ 10 లోపు మార్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు సహాయం ఉపాధి కోసం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33ను పటిష్టంగా అమలు చేసి స్థలమున్న వికలాంగులందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాంపులు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.21 రకాల వైకల్యాల వారికి ధ్రువీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 40% వైకల్యం కలిగిన వికలాంగులందరికీ పింఛన్లు బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సులో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. సరస్వతి జిల్లాలోని వికలాంగులంతా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రలోనాయకులు రడం గౌరమ్మ, ముత్తినేని సీతారామయ్య, రడం సారయ్య, కర్నాటి మల్లికార్జును, దూది కట్ల బ్రహ్మం, సత్యం, బత్తిని వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

## జీకే తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



తొర్రూరు, ఆగస్టు 24, ( మనం న్యూస్): మండలంలోని అమ్మాపురం శివారు జీకే తండా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండలంలోని జీకే తండా గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, జూలూరి జగన్‌ల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా అజ్మీరా రమేష్,పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ గోపాల్,ఉపాధ్యక్షులుగా భానోత్ సుధాకర్, సహాయ కార్యదర్శిగా గుగులోతు జగన్ యూత్ అధ్యక్షులుగా అజ్మీర రమేష్, ఉపాధ్యక్షులుగా బానోత్ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ ఉదయ్, మహిళా అధ్యక్షురాలుగా భానోత్ జ్యోతి, ఉపాధ్యక్షురాలుగా అజ్మీర పద్మ, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ హరిత,పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడంలో గ్రామ కమిటీల పాత్ర కీలకమని,పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. నియామకానికి సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్ రెడ్డి, హామీయా నాయక్, రామ్ రెడ్డి, సోమశేఖర్, అశోక్ రెడ్డి, అరవింద్, బానోత్ మంగ్య, బానోత్ శ్రీను, హేము,రాజేందర్, ఇట్ట,గోపాల్, వెంకన్న, జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ ప్రతాప్ జయసింహ పర్యటన

- తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్



చర్ల, ఆగస్ట్ 24, (మనం న్యూస్) : చర్ల మండలం లో భారతీయ జనతా పార్టీ మండల ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం మండల అధ్యక్షులు నక్కా కన్నారావు ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన మంగుళూరు ఎం ఎల్ సి ప్రతాప్ జయసింహ హాజరయ్యారు. ఈ సమావేశానికి ముందు ఆయన మండలంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను, సీనియర్ కార్యకర్త లను కలుసుకుని పార్టీ సంక్షేమ పథకాల గురించి, పార్టీ స్థితిగతుల పై చర్చించారు. అనంతరం మండల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని దాని కోసం కార్యకర్తలందరు సీనియర్ నాయకుల సలహాలతో, సమన్వయంతో కలసి పని చేయాలన్నారు.బూత్ స్థాయి లో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త పై ఉందని, బూత్ గెలుచుకుంటెనే పార్టీ గెలుస్తుందని కార్యకర్త లకు సూచించారు.ఆలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టం చేయాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, లిక్కర్ స్కామ్,భూ మాఫీయాకు పాల్పడుతున్న అధికార పార్టీ అవినీతి ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చంద్ర యాన్-3 విజయ వంతం కావడం ఎంతో సంతోషంగా ఉందని, ఇస్రో శాస్త్రవేత్తలు కృషి ఫలించిందని, వారిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఎంతో ప్రోత్సహించారని, త్వరలో మిషన్ ఆదిత్య మొదలు కానుందని, మోడి నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల తో పోటీ పడటమే కాకుండ, నెంబర్ వన్‌గా దూసుకుపోతుందని, కచ్చితంగా రానున్న ఎన్నికల్లో అధికార అవినీతి పాలన కు ప్రజలు చరమ గీతం పాడనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ త్రినాధ్ రావు, జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్,వెంకటాపురం ఎంపీపి సతీష్ కుమార్, మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,ముత్తారం రత్తయ్య,సాధం లోకనాధం, ఎడవల్లి శేషగిరి రావు, కార్యదర్శి ఆలెం సమ్మయ్య, కొండేటి చంద్ర శేఖర్, ముత్యాల తాతాజీ, చిడెం జగన్, రాచకొండ అనిల్ కుమార్, గుమ్మల వేణు,తరుణ్ రెడ్డి, మద్దెలఉదయ్, నల్లూరి ఉదయ్, యాకుబ్ ఉద్దీన్, ఉస్సేన్‌ఉద్దీన్, మున్నా, సోమరాజు, సోడి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు



పెద్దవంగర, ఆగస్టు 24, (మనం న్యూస్): గిరిజనులు జరుపుకునే అత్యంత ప్రతిష్టాత్మకమైన పండుగ తీజ్ ఉత్సవాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు, గురువారం రోజున మండలంలోని పడమటి తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలలో స్థానిక సర్పంచ్ ధరావత్ రాజేందర్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు మాట్లాడుతూ గిరిజన మహిళలు ఈ యొక్క బతుకమ్మ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని అన్నారు, బతుకమ్మ బుట్టలను నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలతో ఆడి పాడారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,ఎంపిటీసీ సభ్యులు బానోత్ విజయ సోమన్న, నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మరబోయిన రాజు, ధరావత్ బుజ్జమ్మ, పాక్స్ డైరెక్టర్ కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, ధరావత్ రమేష్, రసాల సమ్మయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ఎవరికి వచ్చినా కలిసికట్టుగా పని చేయాలి

- మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24, (మనం న్యూస్) : మండల కేంద్రంలో అంకమ్మ తల్లి ఆలయ సన్నిధిలో గురువారం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వర్గ భేదాలు లేకుండా ఎవరికి టికెట్ వచ్చినా అందరూ కలిసికట్టుగా ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని, ఈ మూడు నెలల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, వృద్ధులకు, వికలాంగులకు, కులవృత్తులకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని, ఉపాధి కూలీలకు, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం, రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ ని రద్దు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరెడ్డి, నల్లమోతు రవణ, చెరుకూరు రవి, దాసుపాటి రాంబాబు, కుంజ శ్రీను, పెద్దరపు నాగరాజు, కాలోజీ నరసింహ, కనపర్తి కళాధర్, వీరబోయిన వెంకటేశ్వర్లు, ఆకుల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు,రామిరెడ్డి, శివాజీ, సీతారామిరెడ్డి, యాదాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తోటి కార్మికునికి ఆర్థిక సాయం అందించిన పారిశుధ్య కార్మికులు



గుండాల, ఆగస్టు 24, (మనం న్యూస్): మండల కేంద్రానికి చెందిన ఈసం గోపయ్య గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తూ ఈ నెల 8న ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 20న మరణించాడు. అతని దశదినకర్మల నిమిత్తం ఆళ్లపల్లి మండలనికి చెందిన పారిశుధ్య కార్మికులు 3000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల పారిశుధ్య కార్మికుల అధ్యక్షుడు పరమ ప్రభుదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేసే ప్రతి ఒక్క పారిశుద్ధ కార్మికుడు మహా కుటుంబంలో ఒకరిని ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా సమిష్టిగా వారికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇర్పా కృష్ణ, కోశాధికారి చలపతి, నాగేందర్, కిరణ్, మల్కాపురి శేఖర్, చంద్రబాబు, ముసలయ్య, ఏవియ, భూషణం, రవీందర్, ప్రమీల, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో విస్తృతంగా పర్యటించిన డాక్టర్ రవి

ఇల్లందు, ఆగస్టు 24, (మనం న్యూస్) : ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి రవి గురువారం ఇల్లందు నియోజక వర్గం బయ్యారం మండలం గురిమెళ్ళ గ్రామపంచాయతీలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గురిమెళ్ళ గ్రామపంచాయతీలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి ప్రియతమ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్ )సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కిందవృద్ధులు.వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తుందని తెలిపారు. తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ , నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తుందని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ,ఎస్టీ,బీసీ.మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య, తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాబురావు, సునీల్, బోడా అశోక్ విక్రమ్, ఎర్రయ్య, వజ్జ రంజిత్, అజయ్ కుమార్, వీరన్న, క్రాంతి కుమార్,ఇల్లందు పట్టణ మాజీ కౌన్సిలర్ ధారావత్ కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బిఎన్ గోపాల్, పసిక తిరుమల్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, రవి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా కోఆరినేటర్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి బీసీ రుణాల లబ్దిదారులను సర్వే ఆధారంగా ఎంపిక చేయాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




కురవి, ఆగస్టు 24, (మనం న్యూస్) : గృహలక్ష్మి ,బీసీ రుణాల లబ్ధిదారులను సర్వే ఆధారంగా జిల్లా అధికారులే లాటరీ ద్వారా ఎంపిక చేయాలని డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కొరవి మండల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి, బిసి ,మైనార్టీ రుణాల ఎంపిక కోసం ఒకపక్క అధికారులు సర్వే నిర్వహిస్తుండగా మరోపక్క గులాబీ పార్టీ నేతలు వారి అనుచరులకు మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించి స్థానిక ఎమ్మెల్యే ద్వారా ఎంపిక చేసుకోవడం అర్హులైన పేదలను మోసం చేయడమేనని అన్నారు. ఎన్నికల ముందర ఇలాంటి చౌకబారు ఎత్తుగడలతో ప్రజలను దగా చేయాలని చూస్తే వారు త్వరలో తమ ఓటు ద్వారా గులాబీ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని హితవు పలికారు. ఇప్పటికైనా అధికారులు చేపట్టిన సర్వే ఆధారంగా అసలైన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ ఎంపిక చేసి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య నిలుగోండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు సంక్షేమ పథకాలే పేదలకు శ్రీరామరక్ష

- జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు



మధిర, ఆగస్ట్ 24, (మనం న్యూస్): దివ్యాంగులకు మరింత చేయూతను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్‌ను రూ. 3016ల నుండి రూ. 4016లకు పెంచిందని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. గురువారం మధిర రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు పెంచిన పెన్షన్‌ను ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆలోచించి, దివ్యాంగుల పెన్షన్ వారి ఖర్చులకు సరిపడా ఉండాలని పెంచినట్లు తెలిపారు. 4016 రూపాయల పెన్షన్ తో సామాజిక భద్రత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కొత్త రాష్ట్రమైనా సంక్షేమం కోసం ఏ రాష్ట్రంలో పెట్టనంత ఖర్చు తెలంగాణలో పెడుతున్నట్లు వివరించారు. దంపతులతో పెన్షన్ పొందుతున్నవారు మరణిస్తే, ఆటోమేటిక్ గా వారి జీవిత భాగస్వామికి పెన్షన్ వస్తుందన్నారు. జిల్లాలో ఒక లక్షా 91 వేల 691 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు క్రింద ప్రతి నెల 44 కోట్ల 48 లక్షల నిధులు అందిస్తున్నామని అన్నారు. వీరిలో 28 వేల 966 మంది దివ్యాంగులు పెన్షన్ పొందుతున్నారని, వారికి ప్రభుత్వం వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి జూలై మాసం నుంచి 4016 రూపాయల పెన్షన్ అందిస్తుందని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ క్రింద ప్రతి నెల రూ. 11 కోట్ల 51 లక్షలు అందిస్తున్నమన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతినెల సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆసరా పెన్షన్ అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని పెర్కొన్నారు. అనంతరం చైర్మన్ దివ్యాంగులకు పెన్షన్ పెంపు ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత, ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాస్ రావు , రైతు సమన్వయ సమితి జిల్లా నల్లమల వెంకటేశ్వర్లు ,మండలాల నుండి వచ్చిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, రైతు సమన్వయ సమితి సభ్యులు, కౌన్సిలర్లు మున్సిపాలిటీ కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీడీవో ఎస్కే సాలార్ సాహెబ్ మరియు అధికారులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం

- వికలాంగుల పెన్షన్ ఉత్తర్వులు అందజేసిన ఎంఎల్ఏ మెచ్చా



దమ్మపేట, ఆగష్టు 24, (మనం న్యూస్): రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం అశ్వారావుపేట గిరిజన భవన్‌లో 2724 మంది వికలాంగులకు 1కోటి 9లక్షలు పెన్షన్, 64 కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇప్పటికే 3016 రూపాయలను వికలాంగులకు ఇస్తుండగా వారికి మరో 1000/- రూ పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు,మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు. దమ్మపేట మండలంలో 751, అశ్వారావుపేట మండలంలో 752, ములకలపల్లి మండలంలో 439,అన్నపురెడ్డిపల్లి మండలంలో 260, చంద్రుగొండ మండలంలో 522నియోజకవర్గం మొత్తం 2724 మంది దివ్యాంగ పెన్షన్‌దారులు ఉన్నట్లు తెలిపారు.

## వినియోగదారుల కోరిక మేరకు అందుబాటులోకి బిఎస్ 4 గ్లామర్

- తొలి వాహనం రాముల వారికి బహుకరణ



భద్రాచలం, ఆగస్టు 24, (మనం న్యూస్) : వినియోగదారుల, ఆదరాభిమానాలు సంపాదించుకున్న హీరో గ్లామర్ వాహనాన్ని మళ్లీ అందుబాటులోకి తెచ్చినట్టు శ్రీ రామ్ హీరో షోరూం నిర్వాహకులు భరత్ తెలిపారు. ఈ మేరకు గురువారం షోరూం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో డిప్యూటీ జోనల్ మేనేజర్ లక్ష్మి షా, తెలంగాణ ఏరియా మేనేజర్ మనీష్ జైన్, తెలంగాణ హెడ్ వినీత్, టీఎస్ మేనేజర్ కరణ్ తో కలిసి ఆయన మాట్లాడారు. వినియోగదారుల కోరిక మేరకు పాత మోడల్ మక్కువతో అదే మోడల్ వాహనం కావాలని కోరుతున్నారని చెప్పారు. వినియోగదారుల కోరిక మేరకు పొల్యూషన్, యూఎస్బీ ఛార్జింగ్ వంటివి ఆధునికరించి నేడు దేశవ్యాప్తంగా హీరో గ్లామర్ వాహనాన్ని సంస్థ తిరిగి ప్రారంభిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా గురువారం ముందుగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి ఒక వాహనాన్ని బహుకరించినట్లు చెప్పారు. షోరూమ్ ధర. 81, 200గా ఉంటుందని, హీరో షోరూం నిర్వాహకులు తెలిపారు. వినియోగదారులు అందుబాటులోకి వచ్చిన అభిమాన గ్లామర్ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

- అధికారులతో కలెక్టర్ గౌతమ్ సమీక్ష

ఖమ్మం, ఆగష్టు 24, (మనం బ్యూరో): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత సమయంలో సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో హరితహారం, గృహలక్ష్మి, బి.సి, మైనారిటీలకు ఆర్థిక చేయూత, రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక తదితర పథకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ నెల 26న చేపట్టనున్న మాస్ హరితహారం కార్యక్రమంలో భాగంగా తెలంగాణాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్య సాధనకు కార్యచరణ చేపట్టాలన్నారు. గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అర్హుల జాబితాను రూపొందించాలన్నారు. బి.సి, మైనారిటీలకు ఆర్థిక చేయూత పథకాన్ని అమలుకు కార్యచరణ చేయాలన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ క్రింద మంజూరైన యూనిట్ల సేకరణ వేగవంతం చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. దలిత బందు పథకం కింద నియోజకవర్గానికి 11 వందలమంది లబ్ధిదారుల ఎంపికలో నివాస ధ్రువీకరణ, ఆధార్ కార్డు వివరాలను పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వి.వి.అప్పారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి విద్యా చందన, పశుసంవర్ధక జాయింట్ డైరెక్టర్ వేణుమనోహర్, ఈ.డి. ఎస్.సి. కార్పొరేషన్ నవీన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి, జిల్లా వెల్ఫేర్ అధికారి సుమ, డి.ఆర్.డి.ఎ. ఏ.పి.డి శిరీష, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



### భద్రతా చర్యలు చేపట్టాలి

అప్రమత్తంగా ఉంటూ, భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ ప్రాంగణంలోని ఇవిఎం గోడౌన్‌ని తనిఖీ చేశారు. గోడౌన్ తాళాలు, సీళ్ళు, సిసి కెమెరాలు పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్‌ని నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి ప్రతినిధులకు చేరవేయాలని, ఏవైనా తప్పులుంటే దృష్టికి తేవాలని అన్నారు. 1 అక్టోబర్ కటాఫ్ తేదీ అని, ఆ రోజుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. నమోదుకు 19 సెప్టెంబర్ వరకు అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1439 ఉన్న పోలింగ్ కేంద్రాలు, 1455కి పెంచడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు తమ తమ బూత్ లెవల్ ఏజెంట్/బాధ్యుల జాబితా సమర్పించాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్/బాధ్యులతో బూత్ లెవల్ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళతారన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ ఇచ్చినప్పటి నుండే స్పెషల్ సమ్మరి రివిజన్ ప్రారంభం అయిందని ఆయన తెలిపారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రదర్శించినట్లు ఆయన అన్నారు. అడ్రస్ మార్పు, చనిపోయిన, షిఫ్ట్ అయిన, డూప్లికేట్ ఓటర్ల విషయంలో సంబంధిత ఫారాల్లో దరఖాస్తు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. దర్ఖాస్తులు ఆన్లైన్ లోనే చేపట్టాలని, ఆన్లైన్ వెబ్ సైట్, యాప్ లపై కలెక్టర్ అవగాహన కల్పించారు. శని, ఆదివారాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టనున్నట్లు, ఆ రోజుల్లో బూత్ లెవల్ అధికారులు, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, ఓటరుగా పేరు ఉందా లేదో చూసుకోవడం, లేకుంటే వెంటనే నమోదు చేసుకోవడం, సమస్యలు ఉంటే దృష్టికి తేవడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమల రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌ఏ. విద్యాసాగర్, సిపిఐ(యం) పార్టీ ప్రతినిధి పొన్నం వెంకటేశ్వర రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నల్లమల సత్యంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి లింగబోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిది కె. కరుణాకర్, అధికారులు, పాల్గొన్నారు.

## దివ్యాంగులను స్వశక్తులను చేసేందుకు పింఛన్ల పెంపు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- జిల్లాలో 13770 మంది దివ్యాంగులకు లబ్ధి
- జిపిఎస్‌ల క్రమబద్ధీకరణ కారుణ్య నియామకాలు
- జిఓ నెం.58 క్రింద ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 24, (మనం ప్రతినిధి): దివ్యాంగులను స్వశక్తులను చేసేందుకు జూన్ మాసం నుండి పింఛన్లు పెంచినట్లు రాష్ట్ర రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. గురువారు ఐడిఓసి కార్యాలయపు సమావేశపుహాలులో నిర్వహించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, కారుణ్య నియామకాలు, జిఓ నెం .58 క్రింద ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ, ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఇంటి పట్టాలు పంపిణీ , దివ్యాంగులకు 3016 నుండి 4016 లకు పెంచిన మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 13770 మంది దివ్యాంగులకు పెంచిన పింఛన్లు ద్వారా లబ్దిపొందుతున్నారని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లుగా భావించి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్వయం పరిపాలనలో ఎంతో అద్భుతంగా పనిచేస్తున్నామని సుపరిపాలన ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. పోడు సమస్య పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల మందికి పోడు పట్టాలు అందిస్తే మన జిల్లాలోనే 1.50 లక్షల మందికి పైగా పోడు పట్టాలు అందించామని చెప్పారు . జిల్లాకు నూతన కలెక్టర్ గా వచ్చినప్పటికీ గోదావరి వరదల్లో ప్రజలకు విశేష సేవలు అందించినట్లు ముఖ్యమంత్రి అభినందించారని, వరద సహాయక చర్యలు భేష్ అని మంత్రి జిల్లా కలెక్టర్ను అభినందించారు. మూడో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించినప్పటికీ ప్రజలకు ఎలాంటి ప్రాణహాని రాకుండా , ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుటలో మీ సేవలు అభినందనీయమని మంత్రి అభినందించారు.

### జెపిఎస్‌ల క్రమబద్ధీకరణ కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలోని 481 గ్రామ పంచాయతీల్లోని 349 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్నారని వారిలో 261 మంది 4 సంవత్సరాలు సేవా కాలం పూర్తి కాగా ఎవాల్యుయేషన్ పూర్తి చేసిన 100 మందిని క్రమబద్ధీకరించినట్లు చెప్పారు . వివిద ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ, మరణించిన 26 మంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ద్వారా జూనియర్ సహాయకులు ఉత్తర్వులు అందచేసినట్లు చెప్పారు జిఓ నెం 58 ద్వారా ఎంపిక చేసిన 154 మందిలో 15 మందికి క్రమబద్ధీకరణ పట్టాలు



పంపిణీ చేశామని మిగిలిన 139 పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీలకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విచారణ నిర్వహించామని వారిలో 37 మందికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేస్తున్నామని, 968 మంది దరఖాస్తులు ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 119231 మందికి పింఛన్లు రూపేణా ప్రతి నెలా 27.33 కోట్లు చెల్లిస్తున్నామని వారిలో 13770 మంది దివ్యాంగులకు ప్రభుత్వం పెంచిన పింఛన్లు 4016లు మంజూరు పత్రాలు అందచేసినట్లు చెప్పారు. అనంతరం జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, కారుణ్య నియామకాలు పొందిన వారికి, జిఓ నెం. 58ద్వారా, ఎస్సీలకు ఇంటి పట్టాలు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు పత్రాలను మంత్రి పువ్వాడ అందచేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం, ఇల్లందు శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు, హరిప్రియ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, కొత్తగూడెం, ఇల్లందు మున్సిపల్ చైర్మన్లు కాపు సీతాలక్ష్మి, డి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు రాంబాబు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### రూ.135 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

75 సంవత్సరాలలో రూ.75 కోట్లతో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన సందర్భాలు లేవని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగాకొత్తగూడెం జిల్లా కేంద్రం, రామవరం, పాల్వంచలో పలు అభివృద్ధి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పాల్వంచలో రూ.60కోట్లు, కొత్తగూడెంకు రూ.75.25కోట్లు మొత్తం 135. 25కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి పువ్వాడ తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధి జరగాలంటే ఇక్కడ మళ్ళీ వనమాను గెలిపించాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టాలని పువ్వాడ ప్రజలను కోరారు. కొత్తగూడెం జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలో 1వ వార్డు నుండి 36వ వార్డులలో డిఎంఎఫ్ నిధులతో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలోని 6వ వార్డులో నిర్మించనున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలోని 36వ వార్డు స్టేషన్ రోడ్ నందు ఆంధ్ర బ్యాంక్ నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి మరియు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు.పాల్వంచ పట్టణ కేంద్రం నవ భారత్ వద్ద రూ.60కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల పైలాన్‌ను మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి సిటి ఎంఆర్ఐ బ్లాక్ భవనాలకు భూమి పూజ

- ఆసుపత్రుల ఆధునీకరణలో ముందడుగు
- కార్పోరేట్ వైద్యసేవలకు ధీటుగా సింగరేణి వైద్యవిభాగం

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 24, (మనం ప్రతినిధి) : ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో సింగరేణి ప్రధాన ఆసుపత్రి కొత్తగూడెం నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయుటకు నూతనంగా నిర్మించే భవన నిర్మాణం కొరకు గురువారం సింగరేణి సంస్థ డైరెక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్ బలరాం భూమి పూజను నిర్వహించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్ బలరాం మాట్లాడుతూ, సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయంలో ముందు వరుసలో ఉంటుందని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు, మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధుననీకరిస్తున్నామని అందులో భాగంగా ఇక్కడ సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించుకోవటం చాలా సంతోషంగా ఉందని, ఈ సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ను ఏర్పాటు చేయటం ద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు పంపించకుండా మనదగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. అదే విధంగా ఎల్లప్పుడు వైద్యులు అందుబాటులో ఉండేలా చూసేందుకు వీలుగా డాక్టర్లను నియమించుకున్నామని, సింగరేణి ఆసుపత్రులలోనే కీళ్ళ మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మన ఆసుపత్రులలో కూడా 5 కోట్ల రూపాయల వ్యయంతో




అత్యాధునిక మెడికల్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సింగరేణి లో మైనింగ్ తరువాత అత్యధిక సిబ్బందిమెడికల్ విభాగంలోనే ఉన్నారని, ఈ మానవ వనరుల సామర్థ్యాన్ని సమర్ధవంతముగా ఉపయోగిస్తూ, ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. పేషెంట్ల తాకిడి ఎక్కువగా ఉండే మెయిన్ హాస్పిటల్, రామకృష్ణాపూర్ మరియు రామగుండం ఆసుపత్రులలో మెరుగైన మౌళిక మరియు వసతి సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ ఎన్. బలరాంతో పాటు, సిఎంఓ డా.బి.వి.రావు, జియం (సివిల్) సూర్యనారయణ, జి.ఎం సెక్యూరిటీ బి.ఆర్.దీక్షితులు, ఏసిఎంఓ పి.సుజాత, ఏసిఎంఓ విక్టర్ వందనం, ఎస్ఓ టు డైరక్టర్(పా) వరప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డిజిఎం(ఈ ఎం) మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, డాక్టర్లు, నర్సులు, సెక్యూరిటీ సిబ్బంది మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్న వృద్ధాశ్రమాన్ని సందర్శించిన మణుగూరు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి



మణుగూరు, ఆగస్టు 24, (మనం న్యూస్) : నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ ద్వారా వృద్ధాశ్రమం నెలకొల్పి నిర్వహిస్తూ ఉన్న తారప్రసాద్ సేవలు ప్రశంసనీయమని, కుటుంబ సభ్యుల ఆధరణ కరువై అనాధలుగా మారీ, ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న వారిని ప్రతీ ఒక్కరూ అక్కున చేర్చుకోవాలి మణుగూరు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి పేర్కొన్నారు. మణుగూరు మండలం, ఉడతనేనీ నగర్ గ్రామం నందు, నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య. తారప్రసాద్ దంపతులు నెలకొల్పి నిర్వహిస్తున్న అమ్మ నాన్న వృద్ధాశ్రమం ను, జాతీయ వయో వృద్ధుల (సీనియర్ సిటిజన్) దినోత్సవంను పురస్కరించుకొని, మండల న్యాయ సేవ సాధికార సంస్థ ఆద్వర్యంలో సందర్శించారు. వృద్ధుల యోగ క్షేమాలు, కుటుంబ నేపధ్యం, వృద్ధాశ్రమం నందు కల్పిస్తున్న సేవలు తదితర అంశాలపై వృద్ధులతో ప్రేమ ఆప్యాయత అనురాగ పూర్వకముగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాసరావు, సభ్యులు అమృతలూరి. రామ మోహన్ రావు, పోషం. భాస్కర్‌రావు, మధుసూధన్‌రావు, అంకం. సర్వేశ్వరా రావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిసి లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యేల మధ్య వాగ్వివాదం



భద్రాచలం, ఆగస్టు 24, ( మనం న్యూస్ ): భద్రాచలం ఆర్డీవో ఆఫీస్ లో బీసీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ విషయమై రసాభాసగా మారింది. బీసీ బంధు లబ్ధిదారుల ఎంపికలో విషయమై తనకు సంప్రదించకుండా ఎంపిక చేయటం పట్ల స్థానిక అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ని స్థానిక ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులైనా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లబ్ధిదారులు ఎంపిక చేయడం సరైంది కాదన్నారు. ఇదే సందర్భంలో అధికారులు రేఖ కాంతారావుని మాట్లాడాలని కోరడంతో ఎంఎల్‌ఏ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేగా కాంతారావు మైక్ తీసుకొని మాట్లాడే సమయంలో ఎంఎల్‌ఏ కల్పించుకుని తాను అడిగిన అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని అధికారులు నిలదీశారు. ఈ క్రమంలో రేగా కాంతారావు నుంచి మైక్ లాక్కోవడంతో రభస ప్రారంభమైంది .ఇదే విషయమై కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా భద్రాచలం ఆర్డీవో ఆఫీస్‌లో చేరుకోవడంతో మరింత ఉద్రిక్తత ఏర్పడింది. ఒకవైపు పోలీసులు చెబుతున్న వినకుండా నినాదాలు చేసుకుంటూ పోటాపోటీగా గొడవకు దిగడంతో కొంతసేపు కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఇద్దరికి ఎంఎల్‌సి తాతామధు సర్ది చెప్పారు.

## గాంధీ చిత్రాన్ని వీక్షించిన 29373 మంది విద్యార్థులు

ఖమ్మం, ఆగస్టు 24, (మనం బ్యూరో): జిల్లాలో గాంధీ చలన చిత్రాన్ని 29373 మంది విద్యార్థినీ విద్యార్థులు, 1211 మంది ఉపా.ధ్యాయులు వీక్షించారని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సినిమా ప్రదర్శనలకు సంబం ధించి థియేటర్లలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని, బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులను స్కూళ్ల నుండి థియేటర్లకు, తిరిగి స్కూళ్లకు చేర్చడం జరిగిందని, సినిమా ప్రదర్శనలు అన్ని థియేటర్లలో ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు. థియేటర్ల యాజమాన్యాలు, రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయ సిబ్బంది, ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు గాంధీ చలన చిత్ర ప్రదర్శనలు జిల్లాలో విజయవంతంగా నిర్వహిం చేందుకు తోడ్పాటునందించారని జిల్లా విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఎంతో అవసరం

- మోడీ మూడవసారి ప్రధాని కావడం ఖాయం
- ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



ఆర్మూర్, ఆగస్టు 24, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వ రావడం ఎంతో అవసరమని మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి అన్నారు. పార్లమెంటుకు జరుగనున్న ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆర్మూర్‌లోని క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు ధ్యాగా ఉదయ్ అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆర్మూర్ లో ప్రస్తుతం వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం నడుస్తోందని, ఈ అరాచకాన్ని అరికట్టేందుకు ప్రజలంతా బీజేపీకి ఓటు వేయాలన్నారు. బిజెపి సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి ఎమ్మెల్యేల్లో ఆర్మూర్ ఎమ్మెల్యేకు ప్రథమ స్థానం ఇవ్వవచ్చని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూముల కబ్జా, షాపింగ్ మాల్, వందల ఎకరాల భూములు కొనుగోలు చేస్తోన్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఆయన అవినీతిపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టిస్తూ జీవన్‌రెడ్డి ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పాలెపు రాజు, ఆదిలాబాద్ ఇంచార్జి అల్జాపూర్ శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నుతుల శ్రీను,శివరాజ్ ,బీసీ మోర్చా అధ్యక్షుడు యమాద్రి భాస్కర్,కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## టియులో 2014 సిఏఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 24, (మనం న్యూస్): తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2014లో నియామకం కాబడిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కి తమ పదోన్నతుల విషయమై వినతి పత్రం సమర్పించారు.. వినతి పత్రం స్వీకరించిన అనంతరంబాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులకు అర్హత కలిగిన పదోన్నతులు, ఉద్యోగ క్రమబద్ధీకరణకు సానుకూలంగా ఉందని తెలియజేశారు.ఈ నేపథ్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2014 రిక్రూట్మెంట్ ద్వారా నియామకం పొంది దశాబ్ద కాలమైనప్పటికీ పదోన్నతులు కల్పించకపోవడం శోచనీయమని వారికి పదోన్నతి ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని పేర్కొన్నారు.2014 రిక్రూట్మెంట్ ద్వారా నియామకమైన అధ్యాపకులకు కోర్టు ఆదేశాల మేరకు పదోన్నతి ప్రక్రియను కొనసాగించాలని వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ కి సమాచారాన్ని చేరవేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కొరకు అధ్యాపకులు అంకితభావంతో పనిచేసి న్యా కు గ్రేడ్ కోసం కృషిచేసి విశ్వవిద్యాలయ కీర్తిని మరింత పెంచాలన్నారు.కోర్టు పదోన్నతులను కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ నిబంధనల పేరుతో విశ్వవిద్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు వాయిదా వేయడాన్ని బాజిరెడ్డి తీవ్రంగా పరిగణించి న్యాయబద్ధంగా జరగాల్సిన పదోన్నతులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2014 లో నియామకమయిన అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బాజిరెడ్డి గోవర్ధన్ ని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

## చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ



ఆర్మూర్, ఆగస్టు 24, (మనం న్యూస్): చంద్రయాన్ -3 విజయవంతంగా చందమామ దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టి చరిత్ర సృష్టించిన శుభ సందర్భంగా ఆర్మూర్ పట్టణములోని క్షత్రియ విద్యా సంస్థల ఆధ్వర్యంలో భారీగా చంద్రయాన్ విజయోత్సవ తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మా మిడిపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు క్షత్రియ విద్యా సంస్థల విద్యార్థులు దాదాపు 700 మీటర్ల జాతీయ జెండా చేత పట్టుకుని దేశభక్తి నినాదాలతో భారీగా చంద్రయాన్ విజయో త్స వ తిరంగా ర్యాలీ నిర్వహించారు. క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ భారత దేశ జెండా చేతబూని ర్యాలీని ప్రారం భించి ముందుండి ర్యాలీని నడిపించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి అంబేద్కర్‌కి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా క్షత్రియ విద్యాసం స్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడు తూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చంద్రయాన్ 3 విజయానికి అహర్నిశలు కృషి చేసిన శాస్త్రవేత్తలందరికీ ధన్యవాదా లు తెలిపారు. విక్రం లాండర్ చంద్రుని దక్షిణ ధ్రువం పై అడు గు పెట్టి చరిత్ర సృష్టించిందన్నారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ నాగేశ్వరరావు,క్షత్రియ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనరసిం హ స్వామి, కళాశాల అధ్యాపకులు, స్కూ ల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇక ప్రభుత్వ ఉద్యోగులుగా జెపిఎస్‌లు

- ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వేతనాలు, అలవెన్సులు
- ఎమ్మెల్యే బాజి రెడ్డి గోవర్ధన్



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 24, (మనం న్యూస్): నియోజకవర్గంలోని 79 మంది (జేపీఎస్) గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు అలాట్ మెంట్ ఆర్డర్ పత్రాలను రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యుడు బాజి రెడ్డి గోవర్ధన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి గ్రామాన్ని ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత తమపై ఉందన్నారు. గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే క్షేత్ర స్థాయిలో బాధ్యత కలిగిన అధికారి ఉండాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం 2019లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి నోటిఫికేషన్ వేసి నియామకాలు చేపట్టిందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. డిచ్ పల్లి మండలానికి చెందిన 27 మందికి, అదేవిధంగా ఇందలవాయి మండలానికి 9 మందికి, మరియు జక్రన్ పల్లి మండలానికి సంబంధించిన 15 మందికి, మోపాల్ మండలానికి సంబంధించిన తొమ్మిది మందికి, నిజామాబాద్ రూరల్ మండలానికి చెందిన 8 మందికి, సిరికొండ మండలానికి పదిమందికి జేపీఎస్ అలాట్ మెంట్ ఆర్డర్స్ పత్రాలను ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్, డిపిఓ జయసుధ, డి ఎల్ పి ఓ నాగరాజు వివిధ మండలాల నుంచి వచ్చిన పంచాయతీ సెక్రెటరీ, మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలను చూసి బీఆర్ఎస్ పార్టీలో వణుకు

- సంగ్య తండా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు... టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ఆగస్టు 24, (మనం న్యూస్): ఆలేరు నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని దీంతో టిఆర్ఎస్ పార్టీలో వణుకు పుడుతుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం సంగ్యతండా కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామని, అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ లోను కటిస్తామని, ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని రైతులకు అందజేస్తామని, రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు రైతు బీమాను అందిస్తామని అన్నారు. స్థలము లేని నిరుపేదలకు స్థలాలను కేటాయించి ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని పార్టీలో ఉండి విసిగి చెందిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలోకి వలసలుగా వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి తగిన ప్రాధాన్యం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో,ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నామని ప్రతి ఒక్కరం సైనికుల్లా పనిచేసి, బీర్ల ఐలయ్య ను ఆలేరు ఎమ్మెల్యే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలోకి ముల్కపల్లి మాజీ ఎంపీటీసీ నునవత్ ఊమ్లా నాయక్,మాజీ సర్పంచ్ భూక్య మీట్యా నాయక్,నునవత్ శంకర్ నాయక్ సీనియర్ నాయకుడు, భీమ్లా నాయక్,జాలియా నాయక్,దేవుల, సోమ్లా, సీతారాం, వషూరాం, తుకారం, రాజ్యు, బాష్యా, పుల్యా, చంద్య, రాజు, లోక్య, బిచ్చ, లక్ష్మణ్, గోవింద్, ఉపేందర్, భూక్య రాములు, సోమ్లా, వీరన్న తదితరులు సంగ్య తండా ఉమ్మడి ముల్కపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ లోకి చేరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి పట్టణ అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, ఎంపిటీసీ మోహన్ బాబు,ఎస్టీ సెల్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ సోన్నయిల రఘు, బీసీ సెల్ రామగోని వెంకటేష్,ఉప సర్పంచ్ వెంకటేష్, ఓ బీసీ జిల్లా కార్యదర్శి దొంకేన వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆగబుషి, రాతిరాం నాయక్, బాలు నాయక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలమల్లు,బొల్లారం జగదీష్,రాజు,అమర్, యూత్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్,వినాయక్, రమేష్, నరేందర్,నవీన్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే మళ్ళీ టికెట్ ఇప్పించింది

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి





హుజూర్‌నగర్, ఆగస్టు 24, మనం న్యూస్: సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డిని ప్రకటించడంతో చిల్లేపల్లి నుండి హుజూర్‌నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు హారతి ఇస్తూ నియోజకవర్గంలోకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేరేడుచర్లలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. ఇంతపెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అసత్యాలు ప్రచారంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మించినోడు లేడని, ఇక రానున్న ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పతనం తప్పదన్నారు. హుజూర్‌నగర్‌లో మళ్ళీ ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అన్నారు. హుజూర్‌నగర్-కోదాడ నియోజకవర్గంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సతీమణి ఉత్తమ్‌పద్మవతి ఓడిపోవడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ బలగాన్ని ఎదుర్కొనే దమ్ము కాంగ్రెస్ పార్టీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేదని, 50వేల మెజార్టీ అని చెప్పుకుంటున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కనీసం ఓట్లు కూడా రావని, నియోజకవర్గ వ్యాప్తంగా సీసీరోడ్లు, డ్రైనేజీలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా అత్యధిక నిధులు తేవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అటు దేశంలో రాష్ట్రంలో లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుంటే కేసులు వేయించడంలో కాంగ్రెస్ పార్టీ ముందున్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రజలకు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, మహిళ సంఘం అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్బన్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డా.మధు శేఖర్

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 24, (మనం న్యూస్): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తకు తెలంగాణ రాష్ట్ర ఇండియన్ ఇన్స్టిట్యూట్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈనెల 31వ తేదీన హైదరాబాద్ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.



## భీంగల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో హరితహారం



భీంగల్, ఆగస్టు 24, (మనం న్యూస్): భీంగల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం 12వవార్డులో వార్డ్ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ హాజరయ్యారు.అనంతరం ప్రజలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లెల అనుపమ ప్రసాద్, ,మున్సిపల్ సిబ్బంది. మెప్మాఆర్‌పి లు జలజ, మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు, మొండిచేయి

- ఉద్యమకారులకు సముచిత న్యాయం చేయాలి
- టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్



నిజామాబాద్ ఆగస్టు 24 (మనం న్యూస్): తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసిన ఉద్యమకారులకు సముచిత న్యాయం చేయాలని అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, తెలంగాణ వస్తే మా భవిష్యత్తు మారుతుందని ఆకాంక్షించి కుటుంబాలను పట్టించుకోకుండా ఉద్యమాలు చేస్తే ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడం సరికాదన్నారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఉద్యమకారులకు ఎలాంటి తోడ్పాటు ఇవ్వకపోవడం బాధను కలిగిస్తుందని అన్నారు. ఉద్యమంలో పనిచేసి వయసు పైబడుతున్న వారికి పెన్షన్ అందజేయాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో పదవులలో సముచిత న్యాయం చేయాలని అన్నారు. కెసిఆర్ ప్రకటించినట్లుగా ఉద్యమకారులకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహించాలని, సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాజీ పోలీట్ బ్యూరో సభ్యులు ఏ ఎస్ పోశెట్టి, సీనియర్ నాయకులు ఈర్ల శేఖర్, కోనేరు సాయి కుమార్,గిరిదార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.9 లక్షల రూపాయల ప్రొసిడింగ్ పత్రాలు అందజేత



డిచ్ పల్లి, ఆగస్టు 24, (డిచ్ పల్లి): డిచ్ పల్లి మండలం లింగసముద్రం గ్రామానికి చెందిన అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ ఎస్డిఎఫ్ ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. శివాలయం టెంపుల్ ధర్మశాల నిర్మాణానికి 5 లక్షలు,మహిళా భవనం 4 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ప్రొసిడింగ్ పత్రాలను గ్రా మ అభివృద్ధి సభ్యులకు, స్థానిక సర్పంచ్‌లకు అందచేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా యువ నాయకులు జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్, స్థానిక జడ్పిటిసి దాసరి ఇంద్ర లక్ష్మీ నరసయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సర్పంచులు గొపు నడిపిఆన్న, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేవికే క్షేత్రాన్ని సందర్శించిన మహారాష్ట్ర ఎమ్మెల్సీ నిలయ్‌నాయక్



గరిడేపల్లి, ఆగస్టు 24, మనం న్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కేవికే క్షేత్రాన్ని మహారాష్ట్ర యవత్మల్ జిల్లా శాసనమండలి సభ్యులు నిలయ్‌నాయక్ క్షేత్రాన్ని సందర్శించి కేవికే చేపడుతున్న విస్తరణ అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారని ప్రొగ్రాం కోఆర్డినేటర్ బి. లవకుమార్ తెలిపారు. ఈ పర్యటనలో బి. లవకుమార్ కేవికే స్థాపన ప్రస్తుతం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రదర్శన క్షేత్రాలు, ఉత్పత్తి విభాగాల గురించి, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉన్న భూసార పరీక్షా కేంద్రం, జీవన ఎరువుల ఉత్పత్తి విభాగం, అజోల్లాసాగు, మిశ్రమ చేపల పెంపకం, వర్మీకంపోస్ట్ వర్మీ వాష్, ప్రోట్రేలలో కూరగాయల, పూలనారు మొక్కల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, వరిసాగు మొదలగు క్షేత్రాల గురించి కేవికే శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నిలయ్‌నాయక్ మాట్లాడుతూ.... రైతుల సేవ కొరకు కేవికే చేపడుతున్న వివిధ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కేవికే రైతుల కోసం మరెన్నో కార్యక్రమాలు చేయాలని, రైతులను సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు మల్లించలని తెలిపారు. రైతులకు వ్యవసాయం పై అయ్యే ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడికి మంచి ధర రావడం వలన ఆర్థికంగా త్వరగా ఎదగవచ్చన్నరు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు నరేష్, ఆదర్శ్, కిరణ్, మాదురి, సుగంధి, సిబ్బంది ఉపేందర్, సైదులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 24. మనం న్యూస్: నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి డిసెంబరు 2022 నుంచి జూలై 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద రాష్ట్రవ్యాప్తంగా 2,62,169 మంది అర్హులకు లబ్ధి చేకూరుస్తూ బటన్ నొక్కి వారి ఖాతాల్లో రూ.216.34 కోట్లు జమ చేసే బహత్తర కార్యక్రమాన్ని లైవ్ ద్వారా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, మైనారిటీ సంక్షేమ అభివద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్ప్డీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, హస్తకళల డైరెక్టర్ సునీత అమతరాజ్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామన్నారు. ఇందులో వైయస్సార్ ఆసరా కింద 32 స్వయం సహాయక సంఘాలకు చెందిన 313 మంది లబ్ధిదారులకు 52.04 లక్షలు, జగనన్న వసతి దీవెన పథకం కింద 1,295 మంది లబ్ధిదారులకు రూ.1.17 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద 1,470 మంది లబ్ధిదారులకు రూ. 2.17 కోట్లు, అమ్మఒడి కార్యక్రమం కింద 629 మంది లబ్ధిదారులకు రూ.81.77 లక్షలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 2,471 మంది లబ్ధిదారులకు రూ.2.47 కోట్లు, ఈ బీసీ నేస్తం కింద 337 మంది లబ్ధిదారులకు రూ.50.55 లక్షలు, వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 15 మంది లబ్ధిదారులకు రూ.3.60 లక్షలు, వైయస్సార్ రైతు భరోసా కింద కింద 686 మంది లబ్ధిదారులకు 59.37 లక్షలు వెరసి మొత్తం రు. 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని కలెక్టర్ వివరించారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ ఏడాదికి రెండు పర్యాయాలు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, మైనారిటీ సంక్షేమ అభివద్ధి ప్రభుత్వ సలహాదారు, ఏపీఎస్ప్డీసీఎల్ డైరెక్టర్, హస్తకళల డైరెక్టర్ తదితరులు అర్హులైన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

## జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 24. మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేట్లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంబిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ కారిడార్ లో జేకేసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని శాఖల స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సంబంధించి మానిటరింగ్ చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. స్పందన ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని 24 గంటల లోపల స్పందన పోర్టల్ లో పరిశీలించి నిర్ణీతకాల పరిమితిలోగా పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత అధికారులతో మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులు.. పురోగతి అంశాలు, జగనన్నకు చెబుదాం – స్పందన పరిష్కారాలపై ప్రజల సంతప్తి, అసంతప్తులు, జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల సర్వేలు తదితర అంశాలపై సమాచారాన్ని సేకరించినందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ దోహదపడుతుందన్నారు ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అడిషనల్ కోఆర్డినేటర్లు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు నిత్యం పర్యవేక్షిస్తుంటారని కలెక్టర్ వివరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఓవరాల్ ఇన్చార్జిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సీఈఓ వ్యవహరిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## పారదర్శకంగా ఉపాధి పనులు నిర్వహించాలి



మహానంది, ఆగస్టు 24, మనం న్యూస్. మండలంలో ఉపాధి హామీ పథకం ప్రకారం పనులను పారదర్శికంగా నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ తెలిపారు. గురువారం మహానంది సమీపంలోని చెంచు లక్ష్మీ గూడెం ను సందర్శించారు. అక్కడ వారి జీవనోపాదికి ఫారెస్ట్ భూములను అప్పగించిన విషయం తెలిసిందే. ఆ భూములలో ఉపాధి హామీ పథకం కింద పళ్ళ మొక్కలను నాటారు. వాటిని పరిశీలించి తగుసుచనాలను చేశారు. అంతకుముందు శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారివెంట విద్యుత్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, ఏపిఓ మనోహర్, ఈ సి రామేశ్వర్ రెడ్డి, టీఏలు మోహన్, రత్నమ్మ, ఎఫ్ ఏ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు

- 26 నుండి ప్రారంభం
- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఆలయ ధర్మకర్త పార్వతి





ఆస్పరి, ఆగస్ట్ 24 మనం న్యూస్: మండల పరిధిలోని తంగారడొన గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా వెలిసిన శ్రీశ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ శనివారం నుండి 28వ తేదీ సోమవారం వరకు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి, సర్పంచు శంకరమ్మ, ఎంపీటీసీ నరసప్ప, గ్రామ పెద్దలు సీతారామరెడ్డి, వెంకన్న, మాజీ ఎంపి టిసి జయలక్ష్మి, తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో శ్రీశ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వాములు గురువు శిశువులు బంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగుతాయిన్నారు. దశమి ఉత్సవాలు సందర్భంగా శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. 26న శనివారం శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువు శిష్యులైన శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పూల మాలలతో అలంకరించి రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామివారి ఆభరణాలను మేళతాళాలతో భజన భజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చి చింతలముని అశ్వాన్ని ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు.27న ఆదివారం తెల్లవారుజామున కుంకుమార్చన, పంచామతాభిషేకం, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు నిర్వహిస్తారు. శ్రీ చింతల మునిస్వామి ఆలయం నుండి స్వామివారి అశ్వవాహనాన్ని పల్లకిని గ్రామ పూర్వవీదల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డి స్వామి వారి ఆలయానికి చేరు కొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామివారి అశ్వానికి భక్తులు పండ్లు మిఠాయిలు తినిపిస్తారు.అశ్వం పండ్లు, మిఠాయిలు తింటే భక్తులు కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం 28న సోమవారంహా శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయంలో స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.చివరి రోజు ప్రతి ఏడాది లాగానే రాక్షసులకు పశువుల బలిదానం సమర్పిస్తారు.మూడు రోజులు పాటు జరిగే దశమి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్నదానం నీటి సౌకర్యం కల్పిస్తారు.ఈ ఉత్స వాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏస్ఐ వరప్ర సాద్ ఆధ్వర్యంలో బందోబస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి జీవి త చరిత్ర: మహబూబ్నగర్ మహబూబ్ నగర్ జిల్లా గద్వాల తాలూకా ముని చక్రవర్తి పల్లెలో మాల కేశవ దాస్ తోట లక్ష్మీదేవి దంపతులకు సప్త రుషుల వరప్రసాదముగా చింతలమునిస్వామి జన్మించారు. అక్కడ తిమ్మప్ప స్వామి గ్రామస్తులతో ప్రజలారా పడమర దిశలో చింత చెట్టు కింద జన్మించిన బాలుడుని తిమ్మప్ప రథోత్సవంపై పండబెట్టి రథోత్సవాన్ని నిర్వహించమని అక్కడ స్థల పురాణం చెబుతోంది ప్రజలు ఆయన చెప్పినట్లు చేశారు. రుషుల ఆజ్ఞ మేరకు మునిస్వామి తన 12వ ఏట స్వగ్రామం మందకళ్ళు వదిలి ఆస్పరి మండల పరిధిలోని తంగారడొన మజార గ్రామమైన తురువగల్లు గ్రామంలో అచ్చమ్మ,పెద్ద ఓబుల్ రెడ్డి ఇంట్లో దాదాపు 12 సంవత్సరాలు పశువుల కాపరిగా పనిచే శారు. ఆ దంపతులు ముని స్వామిని సాక్షాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్ళిపోయాడు ఇలా గురుశిష్యులు గోనెగండ్ల, కలపర్తి, దొడగొండ, తోగలగల్లు, ఆదోని, దొడ్డ నగేరి, తదితర ప్రాంతాల్లో భక్తులకు మహిమలు చూపారు చివరికి తంగారడొన గ్రామంలో జీవసమాధి అయ్యి భక్తుల నిరజనాలను అందు కుంటున్నారు. అప్పటినుండి ఈ గురు శిష్యుల దశమి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటారు.

## నైపుణ్యం పెంపొందించుకునేందుకు వాలీబాల్ పోటీల నిర్వహణ

- జాతీయ క్రీడా దినోత్సవ సంబరాలు



కర్నూలు, ఆగస్టు 24 మనం న్యూస్: జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అంతర్ పాఠశాలల వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బీరం ఆంజనేయులు పోటీలను లాంచనంగా ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఇండియన్ పోలీస్ వాలీబాల్ ఆటగాడు జాఫర్ విషయం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా సంఘ ప్రతినిధులు వెంకటేశ్వర్లు ,సుధీర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల అభివృద్ధికి సమగ్ర సర్వే




నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 24 మనం న్యూస్: నంద్యాల కల్లెక్టరేట్లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలు నందు ఐ.టి.డి.ఏ. శ్రీశైలం పరిధిలో నంద్యాల జిల్లాలలోని చెంచు గిరిజన గూడెంలలో చెంచు గిరిజనుల మౌలిక వసతుల సర్వేపై నంద్యాల జిల్లాలలోని ఐ.టి.డి.ఏ. శ్రీశైలం పరిధిలోని మొత్తం 14 మండలాల ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బంది వెల్ఫేర్అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా డాబి.రవీంద్ర రెడ్డి ప్రాజెక్ట్ అధికారి ఐ.టి. డి.ఏ.(పి.టి.జి.చెంచు) శ్రీశైలం వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా చెంచు గిరిజన గూడెంలలో మౌలిక వసతులపై ఒక రోజు శిక్షణ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే త్వరితగతంగా ఆగస్టు నెల చివరి నాటికీ పూర్తి చేయాలని వారికి సూచించారు.ఈ సమావేశములో ఎ.సురేష్ కుమార్ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్) నాయక్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

- నీలి షికారిల సమస్యలు పరిష్కరిస్తాం
- తెదేపా నేత టి.జి భరత్

కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: కర్నూలు నగరంలో ఉన్న నీలి షికారిల సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. నగరంలోని 13 వ వార్డు బంగారుపేటలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి తిరిగి పర్యటించారు. ప్రజలకు తెదేపా మొదటి విడత మేనిఫెస్టోను వివరించారు. కెసి కెనాల్ దగ్గర రోడ్డు విస్తరణ పేరుతో ప్రత్యామ్నాయం చూపించకుండా ఇల్లు కూల్చివేయడం మంచిది కాదన్నారు. తమ తండ్రి టిజి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఇప్పుడు పాలకులు ఏదైనా అనుకుంటే వెనకా ముందు ఆలోచించకుండా చేస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు తాను గెలిచిన వెంటనే తీరుస్తానని, నీలి షికారిలను ఎస్టీల్లో చేర్చే విషయంపై టిడిపి ప్రభుత్వం వచ్చాక చేస్తామన్నారు. ఇక మహిళలు, యువతతో పా టు అందరికీ మేలు జరగాలంటే చంద్ర బాబు నాయుడు అధికారంలోకి రావాలన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే ప్రజలకు సంక్షేమంతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కర్నూల్లో వార్డుల్లో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఏ వార్డుకు వె ళ్లినా పారిశుధ్య సమస్య వేధిస్తుందన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు సమ స్యలు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీని వాస్ రెడ్డి, సురేష్, విఠల్ శెట్టి, పురుషోత్తం, మధు, శేఖర్, శివ, భాస్కర్, ఎల్ల య్య, సంజయ్, రేష్మ, రవి పాల్గొన్నారు.



## ఆదర్శవంతంగా 'నగర ప్రగతి'

- నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హాఫిజ్
- వైయస్‌ఆర్ సిపి ప్రభుత్వంలోనే నగరాభివద్ధి
- 48వ వార్డులో రూ.1.46 కోట్ల అభివద్ధి పనుల శంకుస్థాపన



కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: నగరంలో చేపట్టిన పలు ప్రగతి పనులు ఇతర నగరాలు ఆదర్శవంతంగా తీసుకుంటున్నాయని నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం 48వ వార్డులో రూ.1.46 కోట్లతో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువలు, బి.టి. రోడ్డు విస్తరణ పనులకు మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర నలుమూలల అభివద్ధి పనులు చేస్తున్నామని, రాజకీయలతీతంగా వార్డులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూనే, మరోవైపు మహానగరాలకే పరిమితమైన పలు ఆకర్షనీయమైన పనులు నగరంలో చేపట్టినట్లు తెలిపారు. నగర వాసుల దశాబ్దాల నీటి సమస్యను దాదాపు పరిష్కారం అయిందన్నారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ వైయస్ఆర్ సిపి ప్రభుత్వంలోనే నగరం ఎన్నడూ లేనంత అభివద్ధి చెందిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏర్పడిన అనేక సమస్యలకు ప్రస్తుతం మోక్షం లభించిందన్నారు. కార్పొరేటర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తుంటే ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమ నిధులతో ఆయా సచివాలయాల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లికా బేగం, విక్రమసింహా రెడ్డి, షాషావలి, కో ఆప్షన్ మెంబర్ నయీం పాషా, ఎస్.ఈ. డి.వేణుగోపాల్, ఎం. ఈ. షాకీర్, డిఈఈ నరేష్, ఏ.ఈ. ప్రవీణ్, వైయస్ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఫోటో కాంపిటీషన్–2023 పోటీల్లో 'కాకి జాతులు వేరైనా ఆకలి వాటిని కలిపి'న చిత్రంతో జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సాక్షి దినపత్రిక ఫోటో గ్రాఫర్ వడ్డే శ్రీనివాసులును గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బి. వై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కార్పొరేటర్లు కైప పద్మలత, విక్రమసింహా రెడ్డి, శ్రీనివాసరావు (వాసు) సన్మానించారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం



ప్యాపిలి ఆగస్టు 24, మనం న్యూస్: ప్యాపిలి వైద్యాధికారి డాక్టర్. నితీష్ మండలంలోని పిఆర్ పల్లి గ్రామములో గురువారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించి 44 మందికి జనరల్ ఓ పి, దీర్ఘకాళిక వ్యాదులు కలిగిన వారికి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బీ పీ, సుగర్, హెమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని అంగన్వాడీ, పాఠశాలలను సందర్శించి సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగీ, టైఫాయిడ్,క్షయ, లెప్రసీ మరియు అనిమీయా పైన అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఈశ్వరి, ఏఎన్ఎం ఓబుళమ్మ, ఆశాలు,104 సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నరసింహులు



కర్నూలు, ఆగస్టు 24. మనం న్యూస్: కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పెద్దకడబూరు మండల కేంద్ర కాంగ్రెస్ నాయకుడు కురువ నరసింహులుని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గారి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం. సుధాకర్ బాబు నియమించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కురువ నరసింహులుకి సుధాకర్ బాబు పార్టీ కండువా వేసి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబుకి, మంత్రాలయం ఇన్చార్జి కే బాబురావుకి కతజ్ఞతలు తెలియ జేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తామని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కషిచేసి రాబోవు ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ఇంచార్జ్ కె బాబురావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు యం నాగమధు యాదవ్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సి హెచ్ బజారన్న మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డిసిసి కార్యదర్శి లాజరస్ కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం పెద్దకడబూరు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, బొగ్గుల పరమేష్, తిక్కయ్య, జోసెఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.



# చెస్ వరల్డ్ కప్ విజేతగా కార్ల్సన్..

## • ఫైనల్లో ప్రజ్ఞానంద ఓటమి

బాకు: ఫిడే చెస్ ప్రపంచకప్ ఛాంపియన్గా ప్రపంచ నంబర్వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్సన్ అవతరించాడు. భారత యువ ఆటగాడు ప్రజ్ఞానంద చివర్లో ఒత్తిడికి గురి కావడంతో విజేతగా నిలవలేకపోయాడు. టై బ్రేక్కు వెళ్లిన ఫైనల్లో కార్ల్సన్ దూకుడు ప్రదర్శించాడు. తొలి రెండు మొదటి మ్యాచ్లోనే విజయం సాధించిన కార్ల్సన్ .. రెండో మ్యాచ్లోనూ ప్రజ్ఞానందకు అవకాశం ఇవ్వలేదు. దీంతో డ్రాకు ఇద్దరూ అంగీకరిం చారు. ప్రపంచ ఛాంపియన్గా అవతరిద్దామని భావించిన ప్రజ్ఞానంద రన్నరప్గా వెనుదిరగాల్సి వచ్చింది. విజేతగా నిలిచిన కార్ల్సన్ రూ. 91 లక్షలు, రన్నరప్ ప్రజ్ఞా నంద రూ. 66 లక్షల ప్రైజ్మనీని సొంతం చేసుకుంటారు. కార్ల్సన్కిదే తొలి వరల్ కప్ కావడం విశేషం.

### తొలి రౌండ్లో కార్ల్సన్ ముందంజ

చెస్ ప్రపంచకప్ ఫైనల్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. నంబర్వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్సన్ ముందడుగు వేశాడు. టై బ్రేక్ తొలి రౌండ్ మొదటి మ్యాచ్లో ప్రజ్ఞా నందపై విజయం సాధించాడు. చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్లో ప్రజ్ఞానంద వెనుకబడ్డాడు. తొలుత తెల్లపావులతో ఆడిన ప్రజ్ఞానంద ఆరంభంలో కార్ల్సన్ను ఒత్తిడికి గురి చేశాడు. అయితే, సమయం ముగిసే కొద్దీ కార్ల్సన్ తన సీనియారిటీని ఉపయోగించుకుని రేసులోకి వచ్చాడు. దీంతో ఇదే రౌండ్లో రెండో మ్యాచ్లో విజయం సాధించి ప్రజ్ఞానంద పుంజుకోవాల్సిన అవసరం ఉంది. ఇందులో గెలిస్తేనే ప్రజ్ఞానంద రెండో రౌండ్కు వెళ్తాడు. ఇది డ్రాగా ముగిసినా కార్ల్సన్ ఛాంపియన్గా అవతరిస్తాడు. ఇప్పుడు రెండో గేమ్లో కార్ల్సన్ తెల్లపావులు.. ప్రజ్ఞానంద నల్లపావులతో బరిలోకి దిగుతారు.



కార్ల్సన్

# గంభీర్ గోల్డెన్ డక్..

## • మాస్టర్స్ టీ10లో మాజీ ఓపెనర్ పేలవ ప్రదర్శన



భారత ఆటగాళ్లపై మాటల తూటాలు పేల్చే మాజీ ఓపెనర్ గౌతం గంభీర్పై అభిమానులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కారణం ఏంటో తెలుసా..? అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన గౌతీ విదేశీ లీగ్స్లో చెత్త ప్రదర్శనతో విమర్శల పాలవుతున్నాడు. అమెరికాలో జరుగుతున్న మాస్టర్స్ టీ10 టోర్నమెంట్లో ఈ స్టార్ ఆటగాడు పేలవ ఫామ్తో నిరాశపరుస్తున్నాడు. న్యూ జెర్సీ ట్రిటాన్స్ జట్టు తరపున ఆడుతున్న గంభీర్ గోల్డెన్ డక్గా వెనుదిరిగాడు.

మొదట బ్యాటింగ్ చేసిన అట్లాంటా రైడర్స్ 10 ఓవర్లకు 102 రన్స్ కొట్టింది. భారీ లక్ష్య ఛేదనలో పేసర్ కమ్రుల్ ఇస్లాం రబ్బీ వేసిన మొదటి ఓవర్ మొదటి బంతికే గంభీర్ ఎల్బీగా ఔటయ్యాడు. ఈ టోర్నీలో మరోసారి సున్నాకే పెవిలియన్ చేరి ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యాడు. ఇప్పటి వరకూ ఆడిన ఐదు మ్యాచుల్లో అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్ 3 మాత్రమే. మూడు ఫార్మాట్ల నుంచి తప్పుకున్న గంభీర్ ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్గా సేవలందిస్తున్నాడు. టీమిండియా గొప్ప ఓపెనర్లలో గంభీర్ ఒకడు. 2011లో భారత జట్ట వరల్ కప్ ట్రోఫీ అందుకోవడంలో అతడి పాత్ర ఎంతో ఉంది. 274 పరుగుల ఛేదనలో సచిన్, సెహ్వాగ్ ఔటయ్యాక గంభీర్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. ఆ తర్వాత కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(91 నాటౌట్)తో జట్టును విజయంవైపు నడిపించాడు. ధాటిగా ఆడిన గౌతీ(97 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. అయితే.. బ్యాటింగ్ ఆర్డర్లో యువరాజ్ సింగ్ కంటే ముందొచ్చిన ధోనీ సంచలన ఆటతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. కులశేఖర బౌలింగ్లో సిక్స్ కొట్టి జట్టును గెలిపించాడు. దాంతో, 28 ఏళ్ల తర్వాత టీమిండియా మళ్లీ వరల్ కప్ ట్రోఫీని దక్కించుకుంది.

# విరాట్ ఫిట్నెస్ అదుర్స్..

## • యో-యో టెస్టు స్కోరు ఎంతంటే?




ఆసియా కప్ కోసం సిద్ధమవుతున్న టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ యో-యో టెస్టులోనూ పాస్ అయిపోయాడు. ఒకప్పుడు జట్టులోకి ఎంట్రీ ఇవ్వాలంటే యో-యో టెస్టులో బీసీసీఐ నిర్దేశించిన స్కోరును తప్పనిసరిగా సాధించాల్సిందే. కానీ, ప్రస్తుతం ఈ టెస్టును ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ఈ టెస్టులు మరీ కఠినంగా ఉన్నాయనే విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నారు. అయితే, ఫిట్నెస్ విషయంలో విరాట్ కోహ్లీ ఎంతో కఠినంగా ఉంటాడు. అందుకే మైదానంలో చిరుతలా కదులుతుంటాడని చెబుతుం టారు. తాజాగా తన యో-యో టెస్టు ఫలితాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. ఈ టెస్టులో తన స్కోరు 17.2గా వచ్చినట్లు విరాట్ పేర్కొన్నాడు. బీసీసీఐ కనీసం 16.5 పాయింట్లు రావాలని ఆటగాళ్లకు చెబుతోంది. మినీ టోర్నీ సన్నద్ధత కోసం ఇప్పటికే బెంగళూరులోని క్యాంప్నకు ఎంపికైన ఆటగాళ్లు చేరుకు న్నారు. ఐర్లాండ్తో టీ20 సిరీస్లో ఆడిన ఆటగాళ్లు మినహా మిగతా వారంతా జాతీయ క్రికెట్ అకాడమీకి వచ్చారు. వారూ శుక్రవారం నాటికి జట్టుతో కలుస్తారని బీసీసీఐ పేర్కొంది. ఈ శిబిరంలో కోచింగ్ సిబ్బందితోపాటు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ అందుబాటులో ఉంటా రని తెలుస్తోంది. ఆగస్ట 30 నుంచి ఆసియా కప్ ప్రారం భం కానున్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్2న టీమ్ ఇండియా తొలి మ్యాచ్లో పాకిస్థాన్తో తలపడనుంది. రోహిత్ నాయకత్వం లోని జట్టులోకి హైదరాబాదీ కుర్రా డు తిలక్ వర్మ వచ్చాడు. గాయాల కారణంగా ఆటకు దూరంగా ఉన్న కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్కు జట్టులో స్థానం దక్కింది. సంజూ శాంసన్ను స్టాండ్బై ప్లేయర్గా ఎంపిక చేయడం గమనార్హం.

### భారత జట్టు ఇదే:

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, బుమ్రా, షమీ, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ




**రామాయణం ప్రాజెక్టును వద్దనుకుంటున్న అలియా**

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రామాయణ కథను బాలీవుడ్ సినిమాగా రూపొందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నితిశ్ తివారి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ మూవీలో నటీనటుల గురించి వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే తాజాగా హీరోయిన్ అలియా ఈ సినిమా విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిర్మాతలు అల్లు అరవింద్, మధు మంతెనలు తాజా చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇందులో రాముడిగా రణ్బీర్ కపూర్ను, సీత పాత్రలో అలియా భట్లను ఎంపిక చేశారని బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. నితిశ్ తివారి వీళ్లిద్దరికీ లుక్ టెస్ట్ కూడా నిర్వహించారట. అయితే ఇప్పుడీ బడా ప్రాజెక్ట్ నుంచి అలియా భట్ వైదొలగినట్లు సమాచారం. దీనికి ప్రధాన కారణం ఆమెకు డేట్స్ కుదరకపోవడమేనట. ప్రస్తుతం అలియా హాలీవుడ్ సినిమాల్లోనూ నటిస్తోంది. దీంతో రామాయణానికి నో చెప్పినట్లు టాక్ వినిపిస్తుంది. అయితే ఈ సినిమాను నటీనటులు అంగీకరించకపోవడంపై మరికొన్ని కారణాలు కూడా వినిపిస్తున్నాయి. రామా యణం ఆధారంగా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఆదిపురుష్' ఫలితం దీనికి కారణమై ఉండొచ్చని కొందరు అనుకుంటున్నారు.

**మనం సినిమా** manamcinema

# డబ్బింగ్ స్టూడియోలో శృతిహాసన్..




టాలీవుడ్తోపాటు వరల్డ్ వైడ్గా ఉన్న మూవీ లవర్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా సినిమాల్లో ఒకటి సలార్ . పాన్ ఇండియా కమ్ గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. శృతిహాసన్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఈ భామ తాజాగా సలార్ అప్డేట్ అందించింది. సలార్లో తన పాత్రకు డబ్బింగ్ మొదలు పెట్టింది. సలార్ పాత్రకు శృతిహాసన్ డబ్బింగ్ చెప్పుకుంటున్న స్టిల్ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటో నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. సలార్ రెండు పార్టులుగా వస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన సలార్ టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మాఫియా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో రాబోతుండగా.. టీజర్లో డార్క్షేడ్స్ బ్యాక్డ్రాప్లో వచ్చే స్టన్నింగ్ విజువల్స్ మధ్య సలార్గా రెబల్ స్టార్ ప్రభాస్ ఎంట్రీ ఇస్తున్న సన్నివేశాలు గూస్బంప్స్ తెప్పిస్తున్నాయి. అంతర్జాతీయ మాఫియా చుట్టూ తిరిగే కథాంశంతో రాబోతున్న సలార్లో ఇంటర్నేషనల్ యాక్టర్ ఇందులో నటిస్తున్నాడని ఇన్సైడ్ టాక్ వినిపిస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్విరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సలార్ పార్ట్-1ను 2023 సెప్టెంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్గా విడుదల చేయనున్నారు. విజయ్ కిరగందూర్ సలార్ ను తెరకెక్కిస్తున్నారు. సలార్ పార్టు 1 విడుదల తర్వాత సలార్ పార్ట్-2 ఎప్పుడు రాబోతుందనే దానిపై క్లారిటీ రానుంది.

# జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్..

## 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల విజేతలు వీళ్లే

దిల్లీ: భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2021 సంవత్సరానికి గానూ 'పుష్ప: ది రైజ్'లో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. ఇక ఉత్తమ నటి అవార్డును ఈసారి ఇద్దరు పంచుకున్నారు. అలియా భట్ (గంగూభాయి కాఠియావాడి), కృతిసనన్(మిమి)లకు దక్కాయి. 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్స్కు, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్స్కు, 3 విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులు ప్రకటించారు. 2021 సంవత్సరానికి 281 ఫీచర్ ఫిల్మ్స్ వివిధ విభాగాల్లో ఈసారి జాతీయ అవార్డుల కోసం స్క్రూటినీకి వచ్చినట్లు జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఉత్తమ చిత్ర విమర్శకుడు కేటగిరిలో పురుషోత్తమ చార్యులు (తెలుగు)కు అవార్డు దక్కింది. 2021 సంవత్సరానికి గానూ ఉత్తమ తెలుగు చిత్రంగా 'ఉప్పెన' ఎంపికైంది. ఇక ఉత్తమ హిందీ చిత్రంగా సర్దార్ ఉద్ధమ్, ఉత్తమ గుజరాతీ చిత్రం 'ఛల్లో షో' (భారత్ నుంచి అధికారికంగా ఆస్కార్కు వెళ్లింది), ఉత్తమ కన్నడ చిత్రంగా '777 చార్లీ', ఉత్తమ మలయాళీ చిత్రంగా 'హోమ్' ఎంపికయ్యాయి. హిందీ నుంచి 'గంగూబాయి కాఠియావాడి', తెలుగు నుంచి 'పుష్ప', 'ఆర్ఆర్ఆర్' అత్యధిక కేటగిరిల్లో అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఉత్తమ నటుడు సహా, ఉత్తమ డ్యాన్స్ కొరియోగ్రఫీ (ప్రేమ్ రక్షిత్), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రఫీ (కింగ్ సాలమన్- ఆర్ఆర్ఆర్), ఉత్తమ గేయ రచయిత (చంద్రబోస్ -కొండపొలం), ఉత్తమ నేపథ్య గాయకుడు (కాల భైరవ- కొమురం భీముడో), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవిశ్రీ ప్రసాద్- పాటలు), ఉత్తమ సంగీత దర్శకుడు (ఎం.ఎం.కీరవాణి- నేపథ్యం) అవార్డులు దక్కించుకున్నారు.

### జాతీయ అవార్డుల విజేతలు వీరే




ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప: ది రైజ్)
ఉత్తమ నటి: అలియా భట్ (గంగూబాయి కాఠియావాడి), కృతిసనన్ (మీమీ)
ఉత్తమ చిత్రం: రాకెట్రీ: ది నంబీ ఎఫెక్ట్ (హిందీ)
ఉత్తమ దర్శకుడు: నిఖిల్ మహాజన్ (గోదావరి -మరాఠీ)
ఉత్తమ సహాయ నటి:పల్లవి జోషి (ది కశ్మీర్ ఫైల్స్-హిందీ)
ఉత్తమ సహాయ నటుడు: పంకజ్ త్రిపాఠి (మిమి-హిందీ)
ఉత్తమ యాక్షన్ డైరక్షన్: కింగ్ సాలమన్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్రక్షిత్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ గీత రచన: చంద్రబోస్ (కొండపొలం)
ఉత్తమ స్క్రీన్ప్లే: నాయట్టు (మలయాళం)
ఉత్తమ సంభాషణలు, అడాప్టెడ్: సంజయ్లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి- హిందీ)



ఉత్తమ సినిమాటోగ్రఫీ: సర్దార్ ఉద్ధమ్ (అవిక్ ముఖోపాధ్యాయ)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయఘోషల్ (ఇరివిన్ నిజాల్ - మాయావా ఛాయావా)
ఉత్తమ నేపథ్య గాయకుడు: కాల భైరవ (ఆర్ఆర్ఆర్- కొమురం భీముడో)
ఉత్తమ బాల నటుడు: భావిన్ రబారి (ఛల్లో షో-గుజరాతీ)
ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం :ఆర్ఆర్ఆర్ (రాజమౌళి)
ఉత్తమ సంగీతం(పాటలు): దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప)
ఉత్తమ సంగీతం(నేపథ్య): కీరవాణి (ఆర్ఆర్ఆర్)




ఉత్తమ మేకప్: ప్రీతిశీల్ సింగ్ డిసౌజా (గంగూబాయి కాఠియావాడి)
ఉత్తమ కాస్ట్యూమ్స్: వీర్ కపూర్ (సర్దార్ ఉద్ధమ్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: సర్దార్ ఉద్ధమ్ (దిమిత్రి మలిచ్, మన్సి ధ్రువ్ మెహతా)
ఉత్తమ ఎడిటింగ్: సంజయ్ లీలా భన్సాలీ (గంగూబాయి కాఠియావాడి)
ఉత్తమస్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస మోహన్ (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ ఆడియోగ్రఫీ (సౌండ్ డిజైనింగ్): అనీష్ బసు (చైవిట్టు-మలమాళం)
ఉత్తమ ఆడియోగ్రఫీ (రీరికార్డింగ్): సినోయ్ జోసెఫ్ (ఝిల్లి డిస్కర్డ్స్- బెంగాలీ)
అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రం: ఆర్ఆర్ఆర్

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.